


AKANDA BHOOMI

RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య

సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 256, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, వెల రూ. 2 రూ/ మంగళవారం 24-09-2024 సెల్ : 9441626873 , 8333857773

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## నాకు ఆ సీఎం సీటు వద్దు.. ఖాళీగానే ఉంచండి..!

ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి అతిషీ మర్లెనా ఈరోజు (సోమవారం) బాధ్యతలను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆమె ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు.



ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి అతిషీ మర్లెనా ఈరోజు (సోమవారం) బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు.ఆయన కోసం పక్కన మిగతా..2లో

## పని ఒత్తిడిపై నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలుల

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివాదంలో చిక్కుకున్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా ఉద్యోగి మరణాన్ని ఉద్దేశిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి.



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివాదంలో చిక్కుకున్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా ఉద్యోగి మరణాన్ని ఉద్దేశిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. మిగతా..2లో

### అది ప్రకృతి తెచ్చిన కరువు కాదు..

## కాంగ్రెస్ తెచ్చిన కరువు



- హైడ్రా పేరుతో హైడ్రామాలు: హరీష్‌రావు సీరియస్
- పోలీసుల అత్యుత్సాహం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఏం జరిగిందో చూశాం: హరీశ్ రావు
- తెలంగాణలో అత్యాచారాలు, గూండాయిజం పెరిగాయని ఆరోపణ
- శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం విఫలమైందన్న హరీశ్ రావు
- సునీతా లక్ష్మారెడ్డి నివాసంపై దాడులు చేశారని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో సమస్యలను డైవర్ట్ చేస్తున్నారన్న మాజీ మంత్రి

రాష్ట్రంలో నీళ్ల లేక పంటలు ఎండుతున్నాయని, అది ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువని మాజీ మంత్రి హరీశ్‌రావు ) సంచలన వ్యాఖ్యలు చేశారు.ఇవాళ ఆయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. పక్కనే నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిండుకుండలా ఉన్నా రైతులకు పూర్తిగా సాగునీరు అందకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా లో నీళ్ల లేక పంటలు ఎండుతున్నాయని ఆరోపించారు. జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నా ఆ జిల్లాకు ఇలాంటి దుస్థితి రావడం దురదృష్టకరమని తెలిపారు. జిల్లాకు వచ్చే సాగర్ కాలువ కు గండి పడి 22 రోజులు గడిచినా.. ఇప్పటి వరకు ఆ గండిని సరిగా పూడ్చకపోవడం ఏంటని ప్రశ్నించారు. పక్కా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆరోపించారు.

### సాగునీరు ఇచ్చేందుకు చేతకాదా..

గతేడాది ప్రకృతి తెచ్చిన కరువైతే.. ఈ ఏడాది కాంగ్రెస్ కరువును తీసుకొచ్చిందని ఎద్దేవా చేశారు. రైతులకు కనీసం సాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వానికి చేతకాదా అని ప్రశ్నించారు. ఓ వైపు నీళ్ల లేక పంటలు ఎండుతుంటే.. హైదరాబాద్ నగరంలో నిరుపేదల ఇళ్లను నిర్ధాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారని మండిపడ్డారు. మిగతా..2లో

### టీటీడీ ఆస్తులను దోచేందుకు

# వైసీపీ నేతలు ప్రయత్నించారు

తిరుమల శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు.

భక్తులు స్వామిపై విశ్వాసంతో ఆస్తులు ఇచ్చారని అన్నారు.

ఆ ఆస్తులను వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన టీటీడీ పాలక మండలి అమ్మే ప్రయత్నం చేసిందని ఆరోపణలు చేశారు.

జగన్ ప్రభుత్వం టీటీడీ ఆస్తులను... భగవంతుడి ఆభరణాలకు రక్షణ కల్పించిందా లేదా అనే కోణంలో విచారణ జరిపించాలని పవన్ కళ్యాణ్ కోరారు.




అమరావతి: తిరుమల శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. భక్తులు స్వామిపై విశ్వాసంతో ఆస్తులు ఇచ్చారని అన్నారు. ఆ ఆస్తులను వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన టీటీడీ పాలక మండలి అమ్మే ప్రయత్నం చేసిందని ఆరోపణలు చేశారు. జగన్ ప్రభుత్వం టీటీడీ ఆస్తులను... భగవంతుడి ఆభరణాలకు రక్షణ కల్పించిందా లేదా అనే కోణంలో విచారణ జరిపించాలని పవన్ కళ్యాణ్ కోరారు.భక్తులు ఇచ్చిన ఆస్తులను విక్రయించాలని గత టీటీడీ పాలక మండలి నిర్ణయించి ప్రకటన కూడా ఇచ్చిందని గుర్తుచేశారు. అసలు నాటి పాలక మండలి స్వామి వారి ఆస్తులను పరిరక్షణ కంటే పప్పుబెల్లాల్లా అమ్మేయడానికే మిగతా..2లో

## తితిదే ప్రక్షాళనకు సమయం ఆసన్నమైంది



తితిదే విషయంలో వైకాపా ప్రభుత్వం అహంకారంతో వ్యవహరించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన మహాయాగంలో ఆయన పాల్గొన్నారు.

తెనాలి: తితిదే విషయంలో వైకాపా ప్రభుత్వం అహంకారంతో వ్యవహరించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన మహాయాగంలో ఆయన పాల్గొన్నారు. మిగతా..2లో

# గూగుల్ టు ఎన్విడియా..

- 15 టాప్ టెక్ సీఈవోలతో ప్రధాని మోదీ రౌండ్ టేబుల్ సమావేశం
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటన కొనసాగుతోంది.




## శాంతి హెూమంతో లడ్డూ దోషాలు తొలిగాయి




### శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ముగిసిన శాంతి హెూమం

### లోక కల్యాణార్థం, సర్వ దోషాల నివారణకు శాంతి హెూమం - టీటీడీ ఈవో జె. శ్యామలరావు

### భక్తులు సాయంత్రం పూజా సమయంలో క్షమా మంత్రాన్ని పఠించాలి

తిరుమల – శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హెూమం చేసినట్లు టిటిడి ఈవో శ్యామలరావు తెలిపారు. ఆలయంలో శాంతి హెూమం, పంచగవ్య ప్రోక్షణ నేడు నిర్వహించారు.ఈ కార్యక్రమాల అనంతరం ఈవో, ఆలయ అర్చకులు మీడియాతో మాట్లాడారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేసినట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. స్వామి వారికి మహా నైవేద్యం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లో మిగతా..2లో

### సిట్టింగ్ జడ్జితో విచారణ

అవినీతి జరగలేదని వారు తేలిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా సింగరేణి కార్మికులకు ఇచ్చింది బోగస్ అని ధ్వజంల

బీఆర్ఎస్ నేతల అరెస్ట్‌ను ఖండించిన కేటీఆర్

రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య పరిస్థితి అధ్యయనం చేయడానికి నిపుణులైన డాక్టర్లతో త్రిసభ్య కమిటీ వేశామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.

### తేదీ, సమయం చెబితే సీవీసీ

# దగ్గరకైనా వెళదాం



రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య పరిస్థితి అధ్యయనం చేయడానికి నిపుణులైన డాక్టర్లతో త్రిసభ్య కమిటీ వేశామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. మాజీ ఆరోగ్య మంత్రి డాక్టర్ రాజయ్య, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో నిజనిర్ధారణ బృందాన్ని బీఆర్ఎస్ ఏర్పాటు చేసిందన్నారు. అయితే గాంధీ హాస్పటల్‌కు వెళ్తున్న ఆ త్రిసభ్య కమిటీని ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు.నిజాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతోందని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి, మిగతా..2లో

### తిరుమల ఆలయం ముందు

## ప్రమాణం చేయనున్న భూమన



- కలకలం రేపుతున్న తిరుమల లడ్డూ వ్యవహారం
- తన హయాంలో తప్పిదాలు జరగలేదని నిరూపించుకునేందుకు సిద్ధమైన భూమన
- పుష్కరిణిలో స్నానం చేసి, ఆలయం ముందు ప్రమాణం చేయనున్న భూమన
- తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యిని వాడారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంతో తిరుమలను నాశనం చేశారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యిని వాడారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంతో తిరుమలను నాశనం చేశారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవారి ఆలయం ముందు ప్రమాణం చేసేందుకు టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సిద్ధమయ్యారు. కాసేపట్లో ఆయన ప్రమాణం చేయబోతున్నారు. తన పదవీ కాలంలో ఎలాంటి పొరపాట్లు జరగలేదని నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు. కాసేపట్లో ఆయన తొలుత తిరుమల పుష్కరిణిలో స్నానం చేస్తారు. అనంతర అఖిలాండం వద్ద కర్పూర నీరాజనం అందిస్తారు.

## జగన్‌పై మంత్రి ఆనం ఘాటు వ్యాఖ్యలు

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడిచిన 100 రోజుల్లో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.



నెల్లూరు : టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడిచిన 100 రోజుల్లో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని పేరారెడ్డిపల్లి గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదమైన మిగతా..2లో

## 'కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారు

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపాపై మండిపడ్డారు. భాజపా బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా.. రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు.
- 'కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని, బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు.



దిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపాపై మండిపడ్డారు. భాజపా బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. మిగతా..2లో

## నాకు ఆ సీఎం సీటు వద్దు.. ఖాళీగానే ఉంచండి..!

ఓ కుర్చీని ఉంచడంతో పాటు తాను వేరే సీట్లో కూర్చొని బాధ్యతలు చేపట్టారు. దీనికి సంబంధించిన విజువల్స్ ను ఆమ్ ఆద్మీ పార్టీ ఎక్స్ (ట్విటర్) ఖాతాలో పోస్ట్ చేసింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అతిషీ మర్లెనా మాట్లాడుతూ.. ఢిల్లీ సీఎం కుర్చీ ఎప్పటికీ ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ కోసమే ఉంటుందని తెలిపారు. రాముడు 14 ఏళ్ల వనవాసంలో ఉన్నప్పుడు భరతుడు రాజ్యం యొక్క బాధ్యతలు చేపట్టాల్సి వచ్చినప్పుడు ఎలాంటి బాధ కలిగిందో ఈరోజు నాకు కూడా అంతే బాధగా ఉంది అని పేర్కొన్నారు. ఎంతో కఠిన సమయంలో ఈ బాధ్యతలు స్వీకరిస్తున్నాను అని ఆమె చెప్పుకొచ్చారు. 14 ఏళ్ల పాటు భరతుడు కుర్చీపై చెప్పులు పెట్టుకుని పాలన ఎలా చేశాడో.. నేను కూడా అదే విధంగా రాబోయే నాలుగు నెలల పాటు ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపిస్తాను తెలిపింది. అరవింద్ కేజ్రీవాల్‌పై తప్పుడు కేసులు పెట్టి, అరెస్టు చేసి ఆరు నెలలు జైలులో ఉంచిన.. ఢిల్లీ ప్రజలు ఆయన నిజాయితీపై నమ్మకం ఉంచారని వెల్లడించింది. ఢిల్లీ సీఎం పీఠం అరవింద్ కేజ్రీవాల్‌కే చెందుతుంది.. ప్రజలు మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని అతిషీ మర్లెనా వ్యాఖ్యానించింది

## తితిదే ప్రక్షాళనకు సమయం ఆసన్నమైంది

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "గత పాలకులకు తితిదే టికెట్లు అమ్ముకునే శ్రద్ధ.. ప్రసాదంపై లేదు. ఐదేళ్లుగా నాణ్యత లేని లడ్డూ ప్రసాదాలు తయారు చేశారు. సంబంధంలేని వ్యక్తులను పాలక మండలిలో నియమించారు. ఆలయ అభివృద్ధికి నిజాయతీగా పని చేసే వారినే నియమిస్తాం. తితిదే ప్రక్షాళనకు సమయం ఆసన్నమైంది" అని అన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే కూటమి లక్ష్యం

ఆరోగ్యవంతమైన సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన పోషకాహార మాసోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ప్రతి చిన్నారి, ప్రతి మహిళకీ పోషకాహారం అందించి తీరుతామన్నారు. రక్తహీనత సమస్యను అధిగమించడమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామన్నారు.

100 రోజుల్లోనే కొత్త సబ్‌స్టేషన్లకు అనుమతులు

'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకాశం జిల్లా కనిగిరిలో పర్యటించారు. అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే కొత్త సబ్‌స్టేషన్లకు అనుమతులు ఇచ్చామన్నారు.

## గూగుల్ టు ఎన్విడియా..

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటన కొనసాగుతోంది. మూడు రోజుల పర్యటన నిమిత్తం అమెరికా వెళ్లిన ప్రధాని.. క్వాడ్ దేశాల సదస్సులో పాల్గొన్నారు. ఆ తర్వాత న్యూయార్క్‌లో జరిగిన ప్రవాస భారతీయులతో ప్రత్యేక కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తాజాగా టెక్ కంపెనీల సీఈవోలతో ప్రధాని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్.. న్యూయార్క్‌లోని ఓ హోటల్‌లో ఈ సమావేశాన్ని నిర్వహించింది. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, ఎన్విడియా సీఈవో జెన్‌సెన్ హౌంగ్ సహా 15 టాప్ టెక్ సీఈవోలు ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన ఫొటోను మోదీ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. సీఈవోలతో ఫలప్రదమైన చర్చలు జరిగాయని, టెక్నాలజీ, ఇన్నోవేషన్ తదితర అంశాల గురించి చర్చించినట్లు తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణలు సహా పలు అంశాలపై చర్చలు జరిపామన్నారు. ఆయా రంగాల్లో భారత్ సాధించిన ప్రగతి గురించి మాట్లాడినట్లు చెప్పారు. మేడ్ ఇన్ ఇండియా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు వెల్లడించారు.

## శాంతి హోమంతో లడ్డూ దోషాలు తొలిగాయి

ప్రోక్షణ చేస్తున్నామన్నారు. దోషం కలిగిందన్న భావన లేకుండా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. చివరిగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని తెలిపారు. భక్తులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. . పవిత్రోత్సవాల ముందు జరిగిన దోషం.. పవిత్రోత్సవాలతో పోయిందని అన్నారు. మార్చిన నెయ్యితోనే ప్రసాదాలు తయారు చేశామని చెప్పారు.శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిశాయనే వార్తలు ఇటీవల పెద్ద దుమారం రేపాయి. ఈ క్రమంలో జరిగిన మహా పాపానికి పరిహారంగా తిరుమల శ్రీవారి ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు.లడ్డూ ప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పునరుద్ధరింపజేసేందుకు సోమవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు బావి చెంతగల యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హోమాలను టీటీడీ నిర్వహించింది.శాంతి హోమం ముగిసిన అనంతరం ఆలయం వెలుపల టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడుతూ, శ్రీవారి ఆలయంలో ఉదయం 6 నుండి 10 గంటల వరకు రుత్వికులు వాస్తు శుద్ధి, కుంభజాల సంప్రోక్షణ నిర్వహించారన్నారు.ఈ శాంతి హోమం ద్వారా భక్తులు లడ్డూ ప్రసాదం మరియు నైవేద్యం నాణ్యతపై తమకున్న భయాలను మరియు అపోహలను పక్కన పెట్టవచ్చు అన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు మాట్లాడుతూ, యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, వాస్తు హోమం, కుంభప్రతిష్ట, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

## తిరుమల ఆలయం ముందు ప్రమాణం చేయనున్న భూమన

ఆ తర్వాత శ్రీవారి ఆలయం ఎదుట ప్రమాణం చేయనున్నారు.తిరుమల లడ్డూ వివాదం దేశ వ్యాప్తంగా దుమారం రేపుతోంది. ఈ అంశంపై సినీ, రాజకీయ ప్రముఖులు అందరూ స్పందిస్తున్నారు. నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.తాజాగా ఈ వ్యవహారంలో టీటీడీమాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. శ్రీవారి ఆలయం ఎదుట ప్రమాణం చేసేందుకు రెడీ అయ్యారు. సోమవారం మధ్యాహ్నం 3:30 గంటలకు ఆలయానికి చేరుకున్న భూమన.. కాసేపట్లో ప్రమాణం చేయనున్నారు.ఈ సందర్భంగా అక్కడ భూమన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే గత ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో ఎలాంటి అవినీతి జరుగలేదని.. స్వచ్ఛమైన నెయ్యితో లడ్డూలు తయారు చేయించామని అన్నారు.

## 'కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారు

కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా..రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. 'కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని, బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు."బహుజన వ్యతిరేక భాజపా ఎన్ని అబద్ధాలు వ్యాప్తి చేసినా – రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము" అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు.గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంతమాత్రంగానే ఉందన్నారు.

## లేఖ రాయకపోతే అవినీతిని ఒప్పుకున్నట్లే

బీఆర్ఎస, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతూ ఈ పథకం ప్రయోజనాలు ప్రజలకు అందకుండా చేస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ పథకంలో అవినీతి జరిగిందని ఈ రెండూ పార్టీలు(కాంగ్రెస్, బీఆర్ఎస్) ఒకదానిపై మరొకటి ఆరోపణలు గుప్పించుకుంటూ డ్రామాలాడుతున్నాయని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడి తమకు కావాల్సిన వాళ్లకే కాంట్రాక్టులు కట్టబెట్టిందని బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే... గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ ఆరోపణలు చేయడం దొందుదొందే అన్న చందంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఈ రెండు పార్టీలు పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని ఎద్దేవా చేశారు.దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్న చందంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున కమీషన్లు కొట్టేశారన్నది వాస్తవం అని చెప్పారు. ఈ పథకంలో జరిగిన అవినీతిని వెలికితీయాలన్నా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆరోపణల్లో నిజానిజాలు బయటకు రావాలన్నా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## జగన్‌పై మంత్రి ఆనం ఘాటు వ్యాఖ్యలు

లడ్డులో కల్తీ నెయ్యి వాడి గత పాలకుల దోపిడి చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పరీక్షలు నిర్వహిస్తే నివేదికలలో జంతువుల కొవ్వు ఉందని స్పష్టం చేశాయన్నారు.మూడు సంవత్సరాలు అనుభవం ఉండాల్సి ఉంటే సంవత్సరం కూడా అనుభవ లేని కంపెనీలకు కట్టపెట్టారన్నారు. జగన్ ముఖ్య మంత్రి అవడానికి సొంత బాబాయినే హత్య చేశారని... తిరుమలను దోచుకోమని మరో బాబాయిని పంపించారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇంత అపచారం జరిగి ఉంటే ఏమి తెలియని నంగనాచిలా ప్రధానికి లేఖ రాశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఒక చీటర్..బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బ తీశారని జగన్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఇంతకన్నా నిజం ఏం కావాలి

తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జరిగిన దుర్మార్గం మళ్లీ జరగ కూడదంటే పాలకమండలి సభ్యుల నియామకం నుంచి పర్చేజ్ కమిటీ వరకు ప్రతి అంశంలోనూ ప్రక్షాళన అవసరమని టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు ఓ.వి. రమణ స్పష్టం చేశారు.

# టీటీడీ ఆస్తులను దోచేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు




ప్రయత్నించిందని మండిపడ్డారు. టీటీడీని ఆ విధంగా నడిపించింది ఎవరు? అనేది బయటకు తీస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి వారి ఆస్తులను గత పాలక మండళ్లకు నేతృత్వం వహించినవారు కాపాడారా? వాటిని అమ్మేశారా? అనే సందేహాలు భక్తులకు వస్తున్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. తిరుమల శ్రీవారి ఆస్తులను పరిరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.టీటీడీ ఆస్తుల విషయంలో గతంలో చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయించాలని సీఎం చంద్రబాబుని పవన్ కళ్యాణ్ కోరారు. గత పాలక మండలి తమిళనాడులో 23 ఆస్తులను వేలం ద్వారా విక్రయించాలని చూసిందని అన్నారు. ఆ ఆస్తుల విలువ రూ.23.92 కోట్లుగా లెక్కగట్టారని చెప్పారు. టీటీడీ ఆస్తుల విక్రయం ద్వారా రూ.100 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రయత్నించిందని చెప్పారు. చాలా ప్రాంతాల్లో ఉన్న టీటీడీ ఆస్తులను దోచేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. ఆ రోజు ప్రతిపక్ష స్థానంలో ఉన్న పార్టీలు, పలు హిందూ ధార్మిక సంస్థలు బాధ్యతగా, బలంగా స్పందించాయని పవన్ కళ్యాణ్ చెప్పారు.తిరుమల శ్రీవారికి రాజులు, భక్తులు కొన్ని శతాబ్దాలుగా నగలు, ఆభరణాలు అందజేశారని తెలిపారు. ఆ ఆభరణాల జాబితాను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును పవన్ కళ్యాణ్ కోరారు. స్థిరాస్తులను అమ్మేయాలని చూసినవారు శ్రీవారి ఆభరణాలు, బంగారం విషయంలో కూడా కచ్చితంగా ఉన్నారా లేదే అనేదానిపై దృష్టిపెట్టాలని అన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ప్రతి భక్తుడి నుంచి స్పెషల్ దర్శనం కోసం రూ.10,500 తీసుకున్నారని.. భక్తులకు మాత్రం బిల్లు రూ.500కే ఇచ్చారని చెప్పారు. ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి వచ్చిన ఆదాయాన్ని నాటి పాలక మండళ్లు ఎటు మళ్లించాయో కూడా విచారణ చేపట్టాలని పవన్ కళ్యాణ్ కోరారు.శ్రీవాణి ట్రస్ట్ ద్వారా అటు కశ్మీర్ నుంచి ఇటు బెంగాల్ వరకూ ఆలయాలు నిర్మిస్తామని అప్పటి పాలకులు చెప్పారని అన్నారు. అసలు ఆ ఆలయాలు ఎవరి ద్వారా నిర్మాణం చేపట్టారు? ఆ సంస్థ ఏమిటి? అనే అంశాలపై సీఎం చంద్రబాబు విచారణ చేపట్టాలని కోరారు. ఎంత మేరకు శ్రీవాణి ట్రస్ట్ ఆదాయం మళ్లించారో భక్తులకు తెలియజేయాలని అన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న అన్ని ఆలయాలు, సత్రాల ఆస్తుల విషయంలోనూ ఒక సమీక్ష చేయాలని కోరారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిన గత పాలకులు దేవుడి మాన్యాలు, ఆస్తుల జోలికి వెళ్లకుండా ఉంటారా అనే సందేహం ప్రజల్లో ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# తేదీ, సమయం చెబితే సీవీసీ దగ్గరకైనా వెళదాం

కాంగ్రెస్ ఎంత ప్రయత్నించినా నిజాలను దాచలేరని పేర్కొన్నారు. నిజాలను బయట పెట్టేంతవరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని కేటీఆర్ స్పష్టం చేశారు. కాగా, గాంధీ ఆస్పత్రిలో ఒకే నెలలో 48 మంది శిశువులు, 14 మంది బాలింతలు చనిపోయారని బీఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నేతలను హౌజ్ అరెస్ట్ చేసినట్లు బీఆర్ఎస్ ప్రకటించింది. దీంతో కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. అమృత్ టెండర్లలో అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు విజ్ఞప్తి చేసేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా కేంద్ర విజిలెన్స్ కమిషనర్ దగ్గరికైనా వెళ్దామని అన్నారు. అమృత్ టెండర్లలో తప్పు జరిగిందని తేలిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరిన నేపథ్యంలో ఆదివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పొంగులేటి సవాల్‌ను స్వీకరిస్తున్నానని స్పష్టం చేశారు. 'ఒక మంత్రి తప్పు జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిల్డప్ ఇచ్చారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇద్దరం కలిసి హైకోర్టు సీజే దగ్గరకి పోదాం. వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించమని కోరదాం. సిట్టింగ్ జడ్జి గనుక ఇందులో తప్పు జరగలేదని అంటే.. నేను రాజకీయ సన్యాసం చేస్తా. హైకోర్టు సీజే దగ్గరికి రావడానికి మంత్రిగారికి ఇబ్బంది ఉందంటే డేట్, టైం ఫిక్స్ చేస్తే ఇద్దరం కలిసి కేంద్రంలో ఉండే సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ (సీవీసీ) దగ్గరికి పోదాం. ఒకవేళ మీరు రాకపోయినా ముచ్చే వారంలో సీవీసీకి ఆధారాలు సమర్పిస్తా. సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రికి ఒకటే చెప్తున్నా.. ఇప్పటికైనా టెండర్లు రద్దు చేయాలి..' అని కేటీఆర్ అన్నారు.

### సోదరుడు, బావమరిది ఆ స్థాయికి ఎలా ఎదిగారో సీఎం చెప్పాలి

'సీఎంను పొంగులేటి ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. వాస్తవానికి పొంగులేటి రాజీనామా చేయాల్సిన అవసరం లేదు. సీఎం రేవంత్ రాజీనామా చేయాలి. ఈ ప్రభుత్వంలోని మంత్రులకు చట్టాలు మాత్రమే కాదు చుట్టరికాలు కూడా తెలిసినట్టు లేదు. భార్య తమ్ముడు బావమరిది కాకుండా ఇంకేమి అవుతాడో పొంగులేటి చెప్పాలి. సొంత బావమరిది కంపెనీకి లాభం చేకూరిస్తే బంధువని అనడమేంటి?. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్‌తో పాటు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లను కూడా నేను ప్రస్తావించిన నేపథ్యంలో పొంగులేటి ఆగమేఘాల మీద ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కానీ రూ.1,137 కోట్ల అవినీతి జరిగినా, ఒక్క రూపాయి అవినీతి జరిగినా ఈ చట్టం వర్తిస్తుందనే విషయం ఆయన తెలుసుకోవాలి.

### ఢిల్లీకి కప్పం కట్టేందుకే అవినీతి

కేవలం రూ.2 కోట్ల లాభం ఉన్న బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల కాంట్రాక్టు ఇచ్చి అవినీతి జరగడం లేదు అంటే ఎవరైనా నమ్ముతారా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే సీఎం సోదరుడు జగదీశ్‌రెడ్డి రూ.వెయ్యి కోట్లుం, బావమరిది సూదిని సృజన్‌రెడ్డి రూ.వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టే స్థాయికి ఎలా ఎదిగారనే విషయాన్ని రేవంత్‌రెడ్డి చెప్పాలి. పొంగులేటి సంస్థకు దక్కిన కొడంగల్ ఎట్టిపోతల కాంట్రాక్టుల గురించి త్వరలో మాట్లాడతా. ప్రజల తరఫున మంత్రులు, ముఖ్యమంత్రి అవినీతిని నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటాం. ఢిల్లీకి కప్పం కట్టేందుకు ప్రభుత్వం ఈ భారీ అవినీతికి తెగబడుతోంది. కేంద్ర ప్రభుత్వ నిధులకు సంబంధించిన అంశంలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మొదలు ఆ పార్టీకి చెందిన ఏ ఒక్క ఎంపీ కూడా మాట్లాడటం లేదు..'అని కేటీఆర్ విమర్శించారు.

### సింగరేణి కార్మికుల పొట్ట కొడుతున్నారు

సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది.. 'దసరా బోనస్ కాదు బోగస్'అని కేటీఆర్ విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'సింగరేణి లాభాల్లో 33 శాతం కార్మికులకు పంచుతున్నట్లు గొప్పలు చెప్పుకుని కేవలం 16.9% మాత్రమే ఇచ్చారు. కార్మికుల కష్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోంది., పండుగ వేళ ప్రభుత్వం కార్మికుల పొట్ట కొడుతోంది. ప్రతి కార్మికుడికి రూ.1.8 లక్షల నష్టం జరుగుతుంది. సింగరేణి నికర లాభం రూ.4,701 కోట్లు. ఇందులో కార్మికులకు 33 శాతం వాటా కింద రూ.1,551 కోట్లు పంచాలి. ఒక్కో కార్మికుడికి రూ.3.7 లక్షల చొప్పున అందాలి. కానీ కేవలం రూ.796 కోట్లను మాత్రమే కార్మికులకు పంచుతున్నారు..'అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సింగరేణి లాభాల్లో వాటాపై కార్మికులు స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సింగరేణి అద్భుతమైన ప్రగతి సాధించిందని, ఒక్కో కార్మికుడికి అత్యధికంగా 32 శాతం వాటా ఇచ్చామని చెప్పారు. గాంధీ ఆస్పత్రి వద్ద బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడాన్ని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. "ప్రభుత్వాస్పత్రుల్లో ఉన్న పరిస్థితులను తెలుసుకునేందుకు వెళ్లిన త్రిసభ్య కమిటీ సభ్యులను అరెస్ట్ చేయటమా.. అసలు ప్రభుత్వానికి ఎందుకంత భయం.. కమిటీ తన పని తాను చేసుకొని పోతే నిజం బయటపడుతుందనా.. అసమర్థ చేతగాని ప్రభుత్వం అసలు రంగు బయట పడుతుందనా" అంటూ ట్వీట్ చేశారు.."నిజంగా ప్రభుత్వం ఏమీ దాచటం లేదంటే బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీని దర్యాప్తు చేయనివ్వండి. కమిటీ నివేదిక ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలుస్తాయి. ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వానికి సూచనలు అందుతాయి. కానీ ముఖ్యమంత్రి మాత్రం అవేవి జరగవద్దన్న ఇగోతో వ్యవహరిస్తున్నాడు. తెలంగాణ ప్రజల జీవితాలతో సీఎం చెలగాటం ఆడుతున్నాడు. ఇలాంటి పిచ్చి పనులను సీఎం మానేయాలని విజ్ఞప్తి చేస్తున్నా" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# అది ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

రైతులు కన్నీళ్లు పెట్టకుండా చూడాలనే సోయి ఉండాలి కాదా అని ప్రశ్నించారు. వరదల్లో నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నష్ట పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. సర్కార్ నిర్వాకం వల్లే సుమారు లక్ష ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని ధ్వజమెత్తారు. వర్షాలతో పంట నష్టపోయిన రైతులతో పాటే.. సాగర్ ఆయకట్టులో నీరందక పంట ఎండిన పొలాలకు కూడా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు... పోలీసుల అత్యుత్సాహం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏం జరిగిందో మనం చూశాం... పోలీసు అధికారులు చట్టాలకు లోబడి పని చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో గూండాయిజం, అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 2 వేలకు పైగా అత్యాచారాలు జరిగాయని విమర్శించారు. శాంతిభద్రతల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.హైదరాబాద్, దేవరకద్రలో నిన్న ఒక రోజే రెండు అత్యాచారాలు జరిగాయన్నారు. కానీ పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇలాంటి కేసుల్లో నిందితులకు కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై నిన్న రాత్రి కాంగ్రెస్ గూండాలు దాడులు చేశారని ఆరోపించారు. ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రాత్రి సమయంలో ఇంటి ముందు పటాకులు పేల్చి, తలుపులు తీయించి మరీ దాడులు చేయడమేమిటన్నారు. ఈ దాడికి సంబంధించి విజువల్స్ కూడా ఉన్నాయన్నారు. ఈ ఘటనపై వెంటనే డీజీపీ చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం అన్నింటా వైఫల్యం చెందిందని, వీటి నుంచి డైవర్ట్ చేసేందుకు రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో హైడ్రామాకు తెరలేపారని విమర్శించారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటపొలాలు ఎండిపోతున్నాయని, మరోవైపు లక్షలాది మంది డెంగ్యూ, చికెన్ గున్యాతో బాధపడుతున్నారని, వీటిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ అంటే రైతుల కన్నీళ్లు తుడిచేది కాదు.. కన్నీరు పెట్టించేది అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, సీఎం రేవంత్.. హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారని ఆరోపించారు.మాజీ మంత్రి హరీష్ సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారు. సీఎం రేవంత్.. హైడ్రా పేరుతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారు. తెలంగాణలో గూండాగిరి పెరిగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హత్యాచారాలు పెరిగిపోయాయి. రాష్ట్రంలో లా అండ్ ఆరర్ లేదు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి ఇంటిపై దాడిని ఖండిస్తున్నాం. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి.ఇదే సమయంలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై..'ఇప్పటికైనా ఫిరాయింపులపై కాంగ్రెస్ బదలాయింపులు మానుకోవాలి. అబద్ధం చెబితే అతికేటట్టు ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు తెలుసుకోవాలి. ఫిరాయింపులపై మంత్రి శ్రీధర్ బాబు తెలివితేటలు ప్రదర్శిస్తున్నారు. మర్యాదపూర్వకంగా అయితే సీఎంను కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌లో కలుస్తారా?. అరికెపూడి గాంధీ సొంత నియోజకవర్గానికి సీఎం వస్తే.. ప్రకాష్ గౌడ్ ఎందుకొచ్చినట్లు?. కాంగ్రెస్ నీతిని ప్రజలు గమనిస్తున్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌కు శిక్ష తప్పదు' అంటూ ఘాటు విమర్శలు చేశారు.

### ఖమ్మం ప్రజలకు శాపంగా కాంగ్రెస్..

సాగునీరు లేకపోవడంతో ఖమ్మం జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయి. సీఎం రేవంత్ నిర్లక్ష్యం, ముగ్గురు మంత్రుల సమన్వయలోపం కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు. 22రోజుల నుండి ఆయకట్ట గండి పూడ్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. సాగర్ నిండు కుండలా ఉన్నప్పటికీ ఆయకట్టు పొలాలు ఎండిపోతున్నాయి. గత ఏడాది ప్రకృతి కరువు వస్తే.. ఈసారి కాంగ్రెస్ కరువు తెచ్చింది. మూడు లక్షల ఎకరాల పంటపై మంత్రులకు శ్రద్ధ లేదు.ఖమ్మం ప్రజలు తొమ్మిది మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే అవసరానికి ఒక్క హెలికాప్టర్ రాదు. సాగు నీరు ఇవ్వరు. ఇదేనా ఖమ్మం ప్రజలకు మీరు ఇచ్చే బహుమతి. మంత్రులు తిరిగేందుకు హెలికాప్టర్లు ఉంటాయి కానీ.. వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్ ఉండదా?. మిమ్మల్ని గెలిపించడమే ఖమ్మం ప్రజలు చేసిన శాపమా?. వరదల్లో నష్టపోయిన రైతుకు ఎకరాకు 25వేల నష్ట పరిహారం ఇవ్వాలి. నష్ట పరిహారం తక్షణమే చెల్లించాలి.

# పని ఒత్తిడిపై నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలు



విద్యార్థులకు చదువుతో పాటు పని ఒత్తిడిని జయించడం గురించి కూడా విద్యా సంస్థలు బోధించాల్సిన అవసరం ఉందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు విమర్శలకు తావిచ్చాయి. దీంతో కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.చెన్నైలోని ఓ కళాశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. విద్యార్థులకు మంచి విద్య అందించడం, వారికి కొలువులు వచ్చేలా సన్నద్ధత చేయడంతోపాటు వారికి పని ఒత్తిడి నిర్వహణ మీదా బోధన జరగాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సీఏ చదివిన ఓ యువతి పని ఒత్తిడి తాళలేక మరణించారన్న వార్త తనను కలచి వేసిందని పేర్కొన్నారు. అయితే, కంపెనీ పేరు గానీ, ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి పేరు గురించి ప్రస్తావించకుండా ఆమె మాట్లాడారు. "దైవత్వాన్ని నమ్ముకుంటే పని ఒత్తిడిని జయించొచ్చు. దేవుడి మీద నమ్మకం ఉంచితే.. దేవుడి అనుగ్రహం ఉంటే.. సహజంగానే క్రమశిక్షణ అలవరుతుంది. అప్పుడే ఆత్మశక్తి పెరుగుతుంది. తద్వారా మనోబలం సమకూరుతుంది" అని నిర్మలా సీతారామన్ అన్నారు. విద్యా సంస్థలు దైవత్వాన్ని, ఆధ్యాత్మికతను బోధిస్తే పిల్లలు మనోబలంతో వృద్ధిలోకి రాగలరని తాను విశ్వసిస్తానని పేర్కొన్నారు.క్షీణిస్తున్న పని పరిస్థితుల గురించి మాట్లాడకుండా.. పని ఒత్తిడి జయించడం గురించి మాట్లాడడం పట్ల పలువురు సోషల్ మీడియా యూజర్లు సైతం నిర్మలా సీతారామన్‌ను నిందిస్తున్నారు. కార్పొరేట్లకు ఇబ్బంది వచ్చినప్పుడు మాత్రమే ఆర్థిక మంత్రి పట్టించుకుంటారని, కార్పొరేట్ శ్రమ దోపిడీకి గురైన అన్నా సెబాస్టియన్ వంటి బాధలు పట్టవంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధితురాలికి అండగా నిలవాల్సింది పోయి.. ఆమెదే తప్పన్నట్లు మాట్లాడడం సరికాదని వ్యాఖ్యానించారు. "క్లిష్టమైన కోర్సుల్లో ఒకటైన ఛార్టర్డ్ అకౌంటెన్సీ డిగ్రీని పూర్తి చేసిన అమ్మాయికి పని ఒత్తిడి గురించి చెప్పాల్సిన అవసరం లేదు. వీలైతే పని విధానం, సుదీర్ఘ పని గంటలు వంటి అంశాల గురించి చర్చించండి. లేదంటే సున్నిత అంశాల జోలికెళ్లకుండా ఉండండి" అంటూ శివసేన (యూబీటీ) నేత ప్రియాంక చతుర్వేది పేర్కొన్నారు.

# అలరించిన నృత్యప్రదర్శన



**యస్ రాయవరం సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నృత్య నికేతన్ డాన్స్ స్కూలు విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి.. ఆదివారం రాత్రి అనకాపల్లి జిల్లా, యస్ రాయవరం మండలం, కొరుప్రోలు గ్రామం కుమ్మర బయలు లో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవాలలో భాగంగా భరత నాట్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. విశాఖజిల్లా కూర్మన్నపాలెం నృత్యనికేతన్ డాన్స్ స్కూలు విద్యార్థులు ప్రదర్శించిన లవకుశలోని లవకుశలు గానం చేసిన రామకథను వినరయ్యా గీతం, రావణబ్రహ్మ శివుని ప్రత్యక్షం చేసుకునేందుకు తన పేగులను మీటిన పాటను అత్యధ్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను రంజింప చేశారు. ఈ ఏడాది గ్రామానికి చెందిన పొన్నాడ నాని అను ఎన్నారై యువకుడు వినాయక చవితి నవరాత్రులను సాంప్రదాయబద్ధంగా వివిధ గ్రామాలకు చెందిన భజన బృందాల కళాకారులతో ప్రతిరోజు హరినామ సంకీర్తన కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం రాత్రి భరతనాట్య ప్రదర్శన చేపట్టారు. కునారిల్లుతున్న గ్రామీణ కళలను ప్రోత్సహించడం ద్వారా కళాకారులకు చేయుతనివ్వడమే లక్ష్యంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన పొన్నాడ నానిని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు చేకూరి శ్రీరామచంద్రరాజు, ప్రత్తిపాటి పెదసత్తిబాబు, బిక్కిన శ్రీను,నక్కా సత్యన్నారాయణ, పోలవరపు సత్యన్నారాయణ గ్రామస్థులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ఇసుక, మట్టి తరలింపు పై కఠిన చర్యలు.



**యస్ రాయవరం సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలో అనుమతి లేకుండా ఇసుక మట్టి తరలింపు పై కఠిన చర్యలు తప్పవని తహాశీల్ధారు కె విజయకుమార్ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం సోముదేవునిపల్లి గ్రామ పొలాల్లో నుండి మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ల పై ఫిర్యాదు రాగా వెంటనే ఆయన స్పందించారు. మట్టి తరలిస్తున్న వారు అనుమతి తప్పని సరి అని మొదటి తప్పుగా హెచ్చరించి వదిలేస్తున్నామన్నారు. ఇకపై ఇటువంటి అక్రమరవాణా జరిపితే ఎవరైనా వారి వెనుక ఎవరున్నా క్రిమినల్ కేసులు పెట్టి ట్రాక్టర్లు సీజ్ చేస్తామన్నారు. హెూం మంత్రి అనిత నియోజకవర్గంలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదన్నారు. రైతులు తమ పొలాల్లో మట్టి తవ్వుకోవాలన్నా అనుమతి తప్పనిసరని ఆయన తెలిపారు.

# పుట్ బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఐదుగురు విద్యార్థినుల ఎంపిక



**యస్ రాయవరం సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి విశాఖజిల్లా స్థాయిలో జరిగిన అండర్ 17 విభాగంలో యస్ రాయవరం బాలికలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయులు యమ్ ఎస్ సత్యన్నారాయణ తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం విశాఖ ఆంధ్రాయూనివర్సిటీ జిమ్నాజియమ్ స్టేడియమ్ లో ఈ నెల 19 న జరిగిన జిల్లాస్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ లో యస్ రాయవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థినులు కర్రి కావ్య, అటపాకల భార్గవి, గుజ్జేటి వాహిని,వీర్ల వైష్ణవి, కొలగాని వర్షిణిలు రాష్ట్రస్థాయి పుట్ బాల్ పోటీలకు ఎంపికయినట్లు తెలిపారు. విద్యార్థినుల ఎంపిక పట్ల హెచ్ ఎం సత్యన్నారాయణ, పిఈటి శ్రీనువాసరావు, యస్ ఎమ్ సి చైర్మన్ ప్రసాద్, వైస్ చైర్మన్ అనిత తదితరులు అభినందనలు తెలిపారు.

# చీఫ్ ఢీకొని ఐదేళ్ల చిన్నారికి తీవ్ర గాయాలు.



**జి మాడుగుల సెప్టెంబర్ 23 అఖండ భూమి:** ప్రయాణికులతో జి.మాడుగుల నుండి చింతపల్లి వైపు వెళ్తున్న ప్రైవేట్ జీపు పాలమామిడి పంచాయతీ కేంద్రంలో ఒక చిన్నారిని ఢీకొన్న ఘటనలో చిన్నారి కు తీవ్ర గాయాలు పాలయింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు చింతపల్లి వైపు వెళ్తున్న జీపును పక్కనే ఆడుకుంటున్న కోర్ర ఆసి(4) అనే అబ్బాయి అనుకోకుండా వచ్చి జీప్ ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఆశి కు తలపై తీవ్ర గాయాలు కాగా సమీపంలో ఉన్న లోతుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# మంగళ బుధ వారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



## వ్యవసాయ అధికారిని" డి ఉమాదేవి"

**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 23:** మండలంలో ప్రతి మంగళవారం బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని డి ఉమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని ఉమాదేవి మాట్లాడుతూ మంగళవారం ఉదయం రావణా పల్లి రైతు సేవా కేంద్రం మధ్యాహ్నం కొండ గోకిరి రైతు సేవ కేంద్రంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు అలాగే బుధవారం ఉదయం డౌనురు రైతు సేవా కేంద్రంలోనూ మధ్యాహ్నం చిట్టెంపాడు రైతు సేవా కేంద్రాల్లో నిర్వహిస్తామన్నారు ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీలు సర్పంచులు సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొనాలని అలాగే వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడులను వ్యవసాయ రైతులు సాధించాలని వ్యవసాయ అధికారి డి ఉమాదేవి తెలిపారు

# క్రీడా పోటీల్లో సత్తా చాటిన వేపాడ గురుకుల విద్యార్థినులు

## ప్రతిభ చూపి నియోజకవర్గ స్థాయి క్రీడలకు ఎంపిక





**వేపాడ సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో మండల కేంద్రం వేపాడ శివారు బక్కునాయుడుపేట అంబేద్కర్ గురుకులం విద్యార్థినులు తమ సత్తా చాటారు. మండల స్థాయి క్రీడల్లో సత్తా చాటడమే కాకుండా నియోజకవర్గ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల పిఈటి అరుణ ఆధ్వర్యంలో స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 68 వ మండల స్థాయి ఎంపిక లో అండర్ - 17 వాలీబాల్ పోటీలలో 7గురు విద్యార్థినిలు ,చెస్ లో నవ్య, కబడ్డీలో దీపిక,మహేశ్వరి, అనుషా,కోమలి,3 గేమ్ రన్ లో దీపిక, యోగ లో 6గురు విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. అథ్లెటిక్స్ లో 8 మంది విద్యార్థినులు సత్తా చూపించారని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ విద్యార్థినులందరూ ఈ నెల 28 వ తేదీన కొత్తవలసలో జరుగు నియోజక వర్గ స్థాయి పోటీలో పాల్గొంటారని ఆమె తెలిపారు.

# అసాంఘిక కార్యక్రమాల జోలికి పోదు.




**సిఐ వెంకటరావు.**

**జి మాడుగుల సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో తెలియని వ్యక్తులు ప్రవేశించిన అనుమానితో సంచారం జరిగిన పోలీసువారికి సమాచారం ఇవ్వాలని జి మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు తెలిపారు. మావోయిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం రామ రామన్న సమరోత్సవ ఉత్సాహంతో జరుపుకోవాలని మావోయిస్టు పార్టీ నేత గణేష్ పిలుపునివ్వడంతో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. సోమవారం మండలంలో కురుమ జంక్షన్ వద్ద సిఐ వెంకట్రావు పోలీస్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ప్రశ్నించి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కుమార్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిటిడి కోసం తప్పుగా మాట్లాడితే పుట్టగతులు ఉండవు

## పాయకరావుపేటలో త్వరలో మెగా జాబ్ మేళా ఏర్పాటు. తప్పు చేసేవాడు తప్పించుకోడానికి వీల్లేదు. ఎవరు ఫోన్ చేసినా పట్టించుకోకండి: రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత.





**యస్ రాయవరం సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** న్యూస్ ప్రపంచవ్యాప్తంగా అతి పవిత్రంగా కొలిచే తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి విషయంలో తప్పుడుగా మాట్లాడే వారు ఎవరికైనా పుట్టగతులు ఉండవని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. లడ్డు విషయంలో కూడా కల్తీ చేశారంటే ఒక్కసారి ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు. తిరుపతి ప్రసాదానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. యస్ రాయవరం మండలం ధర్మవరం గ్రామంలో దుర్గాదేవి అమ్మవారిని దర్శించికొని,వివిధ శాఖలు స్టాల్స్ ను పరిశీలించి, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం చరిత్రలో అత్యధిక మెజారిటీ ఇచ్చారని, ఆ మెజారిటీ ఒక బాధ్యతగా భావించి,పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు కష్టపడతానని అన్నారు. ఆ మెజారిటీ మరింత బాధ్యతను పెంచిందని ప్రజలందరూ ఆశయాలకు అనుగుణంగా, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్ మోహన్ రెడ్డి, కేసుల మాఫీ కోసం ఢిల్లీ వెళ్ళేవారని విమర్శించారు.పర్దాలు చాటిన ముఖ్యమంత్రి పర్యటన ఉండేదని, కానీ నారా చంద్రబాబు నాయుడు ప్రజల్లోకి ఒక సామాన్య వ్యక్తులా వెళుతున్నారని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రమంతా ఒక్కరోజే అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు జరిపి రికార్డు సృష్టించారన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో



కొద్దిరోజుల్లోనే నిరుద్యోగ సమస్య తీరబోతుందని, మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని అనిత అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో గంజాయి, సారా, మద్యం, ఇసుక విషయంలో ఏ ఒక్కరు తప్పు చేసిన, నాయకులు ఫోన్ చేసిన పోలీసులు స్పందించొద్దు అని ఘాటుగా చెప్పారు. చిన్నపిల్లలు గంజాయి మత్తుకు బానిసలు అవుతున్నారని, తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. పేట నియోజకవర్గంలో ఎటువంటి సమస్యనైనా పరిష్కరించేందుకు, ఆ సమస్య తెలుసుకునేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రజలు సంచరించే ప్రదేశాల్లో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేస్తున్నామని, ఆ ఫిర్యాదు బాక్సులు వచ్చిన సమస్యలు ఆయా శాఖల వారీగా తెలియజేసి పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గాని ఉద్యోగులకు సకాలంలో జీతాలు రావడం గానీ మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో గాని ఇలా అనేకమైన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశలో ఈ వంద రోజుల్లో పని చేయడం జరిగిందని ఆమె చెప్పారు. ఈ ప్రభుత్వం ఆశీర్వదించండి రానున్న కాలంలో భారతదేశంలోనే ఊహించిన విధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందే విధంగా ప్రణాళిక సిద్ధమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి ఎండిఓ సత్యనారాయణ, ఎమ్మార్వో విజయకుమార్, జనసేన నాయకులు తోట నగేష్, గెద్దం బుజ్జి ,నాయకులు మండల పార్టీ అధ్యక్షులు అమలుకంటి అబద్ధం, రాష్ట్ర కార్యనిర్వణ నాయకులు గుర్రం రామకృష్ణ ,టిడిపి మాజీ అధ్యక్షులు వెంకటరాజు, నవీన్ రాజు ,అల్లు నరసింహమూర్తి, వమ్మవరం బుజ్జి, మాజీ ఎంపీపీ కందుల వెంకటేశ్వరరావు,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజల ప్రభుత్వం హెూంమంత్రి అనిత




**యస్ రాయవరం సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం ఉదయం ధర్మవరం అగ్రహారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కావించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ముందుగా నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించిన అందరికీ ధన్యవాదలు. నన్ను గెలిపించిన నియోజకవర్గంపై మరింత బాధ్యత పెరిగింది. ఐదు సంవత్సరాలు బాధ్యతగానియోజకవర్గ అభివృద్ధితో పాటు, రాష్ట్ర అభివృద్ధితో పాటు ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెడతున్నానన్నారు. గడచిన వంద రోజుల్లో జరిగిన మంచిని మీ ముందుకు తీసుకూ వస్తూనే ఇంకా మిగిలిన సమస్యలపై మీ నుండి తెలుసుకునేందుకే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టామన్నారు. వందరోజుల్లో వందరోజులు పని చేసిన ఘనత చంద్రబాబు దేనన్నారు. వాలంటీర్లు లేకపోతే పరిపాలనే లేదని చెప్పిన గత పాలకులకు కనువిప్పు కలిగేలా పెన్షన్లను సచివాలయ సిబ్బందితో 96% పంపిణీ చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ప్రజలకిచ్చిన వాగ్దానం ప్రకారం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అన్నాక్యాంటీన్లు,ద్వాక్రా మహిళలకు పదిలక్షలరూ పాయలు మంజూరు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రానికి రాజధాని ఏంటో చెప్పుకోలేని దుస్థితికి గత ప్రభుత్వం చేయడం, కూటమి ప్రభుత్వం రాకతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయ్డు చొరవతో రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకూ 12500 కోట్లు కేంద్రం రప్పించారు. నిరుద్యోగుల కోసం రాష్ట్రం ఉన్న కంపెనీలను అన్నింటిని మన నియోజకవర్గంలో మెగా ఉద్యోగమేళా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతోపాటు గ్రామాల్లో ఫిర్యాదుల సేకరణకు నాలుగు మండలాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో అక్రమ మద్యం వ్యాపారాలపై, గంజాయి, మత్తు మాదకద్రవ్యాల సేవించే వారిపై ఆడబిడ్డల పట్ల అనుచితంగా ప్రవర్తించే కిరాతకుల పట్ల పోలీసు శాఖ అధికారులు నాయకుల ఒత్తిడులకు లొంగకుండా చట్టప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. తిరుపతి లడ్డూను



అపవిత్రం చేయడం ద్వారా హిందువుల మనోభావాలను దెబ్బతీసిన జగన్ కు ఆ వెంకటేశ్వర స్వామి మీ ద్వారా 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుబ్బలక్ష్మి, ఇంఛార్జ్ యంపిడివో సత్యనారాయణ, తహశీల్దారు కె విజయకుమార్, టిడిపి నాయకులు అమలకంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, మాజీ యంపిపి వినోద్ రాజు మాజీ మండలపార్టీ అధ్యక్షులు నల్లపరాజు వెంకటరాజు ,బిజెపి నాయకులు తోటనగేష్, జోగినాయ్డు మాష్టారు, జనసేన నాయకులు గెద్దం బుజ్జి పాల్గొనగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నక్కపల్లి యస్ రాయవరం సర్కిల్ ఇన్స్ పెక్టర్లు జి.అప్పన్న, కుమారస్వామిలు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# దేవుడితో రాజకీయం చేయడం టిడిపికి అవసరం లేదు

## ల్యాబ్ రిపోర్ట్ బట్టబయలు కావడంతో ఉలిక్కిపడుతున్న వైసిపి టిడిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి "జంపా వెంకటరమణ"



**సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** పేద ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పాలన అందించాలని సంకల్పంతో పాలనపై దృష్టి పెట్టిన సమయంలో భగవంతుడితో రాజకీయాలు చేయాల్సిన పని తెలుగుదేశం పార్టీకి లేదనే విషయం వైసిపి పార్టీ తెలుసుకోవాలని మండల టిడిపి పార్టీ ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ అన్నారు. ల్యాబ్ రిపోర్టులు బయటపడ్డాక అవి ఎందుకు వాస్తవం అని నమ్మకూడదో వైసిపి పార్టీ నాయకులు చెప్పాలన్నారు పదిమంది పది రకాలుగా మాట్లాడినంత మాత్రాన అవాస్తవం వాస్తవం అవుతుందనేది అనుకోవడం పొరపాటు కాదా అని హితవు పలికారు. తప్పు చేసిన వ్యక్తులు వివిధ రకాలుగా మాట్లాడి ప్రజలను మభ్యపెట్టి ఉండచ్చు కానీ తప్పు చేసిన వాళ్ళు దైవం నుంచి తప్పించుకోలేరని ఆయన హితవు పలికారు. వైసిపి ప్రభుత్వ హాయములో ఆంజనేయుని తోక విరిగినప్పుడు విరిగింది తోకే కదా మళ్లీ అతికిస్తే సరిపోతుందని ఒక మంత్రి అన్నప్పుడు భక్తులు మనోభావాలు దెబ్బ తినలేదా అని ప్రశ్నించారు అలాగే అంతర్వేదిలో రధం తగలబెట్టి నప్పుడు వ్యంగ్యంగా మాట్లాడిన వైసిపి నేతలు ఈ విషయంలో తప్పు చేయలేదంటే ఎలా నమ్మాలో చెప్పాలన్నారు వైసీపీ నాయకులకు నిజంగా భగవంతుడిపై నమ్మకం ఉంటే దేవాలయాల్లో ధర్మకర్తల మండల్లు చర్చిలకు వెళ్లే వారికి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు రామతీర్థంలో రాముడు తల నరికి కోనేరులో పడేసినప్పుడు వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అందరికీ తెలిసిందేనన్నారు గత ఐదేళ్లలో హిందువుల దేవాలయాలు అనేకం కూలగొట్టారని సింహాచలంలో అను వంశిక ధర్మకర్తలను ఎందుకు మార్చారన్నారు ఇలాంటివన్నీ జరిగిన నాటి ప్రభుత్వంలో లడ్డు ప్రసాదం కలుషితం కానివ్వరని ఎలా అనుకోవాలని అన్నారు ల్యాబ్ రిపోర్టులో ఏమి వచ్చిందని చూడకుండా జరిగిన తప్పును కప్పుపిచ్చుకోవడానికి టిడిపి పై నిందలు వేసి భక్తులు మనోభావాలతో ఆడుకుంటారని ప్రశ్నించారు స్వదేశీ సంస్థలను కాకుండా విదేశీ సంస్థలకు ప్రసాదం కాంట్రాక్ట్ ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందని వైసిపి నాయకులు చెప్పాలని ఈ సందర్భంగా వెంకటరమణ డిమాండ్ చేశారు

# మిత్రుడు కుటుంబాన్ని ఆదుకున్న స్నేహబంధం



**తుగ్గలి సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** తమలో చదివిన బాల్యమిత్రుడి కుటుంబం కష్టాల్లో ఉన్నదని తెలిసి అండగా నిలిచారు పూర్వ విద్యార్థులు. తుగ్గలి జిల్లా పరిషత్ హై హై స్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థి సుధాకర్ (38) కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధి తో బారినపడి అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న 2003 (పదవ తరగతి) బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తుగ్గలి మండలం చెన్నంపల్లి గ్రామంలో ఉంటున్న స్నేహితుడి కుటుంబాన్ని ఇంటికి వెళ్లి పరామర్శించి తమ వంతు సహాయంగా సుమారు 60 వేల రూపాయలు అందజేసి గొప్ప మనసు చాటుకున్నారు.ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటిలేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మిత్రుడు సుధాకర్ కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

# కోతులు బాబోయ్ కోతులు పంట పోలాలు నాశనం చేస్తున్నాయి

## నష్టపోతున్నాం అంటున్న గిరిజన రైతాంగం



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 23 :** కోతులు బాబోయ్ కోతులు మనుషుల ప్రాణాలతోటే కాకుండా పంట చేలును కూడా నాశనం చేస్తూ తీవ్రంగా రైతాంగాన్ని నష్టపరుస్తున్నా యంటూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలంలో బట్ట పనుకుల పంచాయతీ పరిధిలో గల తీగల మెట్ట గ్రామములో ఉన్న పంట పొలాలపై ఇబ్బడి ముప్పడిగా కోతులు దాడులు చేస్తూ నాశనం చేస్తున్నాయన్నారు వేలాది రూపాయలు అప్పులు చేసి పంటలకు పెట్టుబడి పెట్టామని పంట చేతికి రాకముందే కోతుల రూపంలో నష్టపోవలసిన దుర్భర పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆవేదనే వ్యక్తం చేస్తున్నారు. వందల సంఖ్యలో కోతులు రావడంతో అవి ఎక్కడ తమపై దాడులు చేస్తాయో ప్రాణ భయంతో పరుగులు పెడుతున్నామని దీంతో కోతులు తమ ప్రతాపం అంతా పంట పొలాలపై చూపిస్తూ తమకు నష్టం మిగులుతున్నాయని తెలిపారు ఫారెస్ట్ అధికారులు స్పందించి కోతులను నుండి ప్రజలను కాకుండా పంట పొలాలను కూడా కాపాడాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు లేకుంటే తామంతా ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని వారు అంటున్నారు.

అఖండ భూమి

మంగళవారం 24 09 2024

## మర మ్మత్తు లో ఆర్ అండ్ బి అధికారులు ఏడాదిలో మరమ్మత్తులు ఎన్ని సార్లు చేస్తారు?

### రోడ్డు నిర్మాణంలో ప్రమాణాలు పాటించకపోవడంలో ఎవరి పాత్ర ఎంత!

### జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు ఎందుకు పట్టించుకోరు?



**వేపాడ సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** విశాఖ-అరకు రోడ్డులో గల వేపాడ ఎస్ కోట మండలాలకు సంబంధించి సోంపురం జంక్షన్ నుంచి ఎస్ కోట కొత్తూరు వరకు గల సుమారు 8కిలోమీటర్ల పొడవులో తారు రోడ్డు తరచూ మరమ్మత్తులకు గురికావడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఏడాదిలో రెండు మూడు సార్లు మధ్య మధ్యలో రోడ్డు పెచ్చులు ఊడిపోవడం వాహనాల రాకపోకలకు తరచూ అంతరాయం కలగడం అందరికీ తెలిసిన విషయమే. గతంలో వేసిన సీసీ రోడ్డుపై తారు రోడ్డు వేసినపుడు రోడ్లు భవనాలు శాఖాధికారులు దగ్గరుండి పర్యవేక్షించక పోవడం, కాంట్రాక్టర్ కూడా దగ్గరుండకపోవడం వల్ల రోడ్డు మరమ్మత్తులు తూతూ మంత్రంగా చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్ కు కాసులు అధికారులకు పిసీలు అన్న చందంగా రోడ్లకు మరమ్మత్తులు చేపట్టడం వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.సుమారు మూడు నెలల వ్యవధిలోనే మళ్లీ మరమ్మత్తులు చేపట్టాల్సి రావడం ఆక్షేపనీయమని ప్రయాణికులు విమర్శలు గుప్పిస్తున్నారు.ఇప్పటికైనా ఆర్ అండ్ బి అదికారులు స్పందించి రోడ్ల మరమ్మత్తులు పటిష్టంగా చేపట్టి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తయి అభివృద్ధి వైపు అడుగులు



**త్రిపురాంతకం అఖండ భూమి సెప్టెంబర్ 23:** త్రిపురాంతకం మండలం కేశినేనిపల్లి గ్రామ పంచాయతీ గొల్లవానిపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభను ఉద్దేశించి ప్రశంగించారు కార్యక్రమంలో టీడీపీ పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ డి ఎల్ డి వో సాయికుమార్ ప్రత్యేక అధికారి వండర్ బాబు అన్ని శాఖల అధికారులు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లకు ఇరువైపులా పెరిగిపోయిన జంగిల్

### మలుపుల వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు

### జంగిల్ క్లియరెన్స్ చేపట్టని ఆర్ అండ్ బి అధికారులు

### ఆందోళనలో వాహనాల చోదకులు



**వేపాడ (అఖండ భూమి) సెప్టెంబర్ 23:** మండలంలోని ఆనేక రోడ్లకు ఇరువైపులా జంగిల్ విపరీతంగా పెరిగిపోవడంతో మలుపుల వద్ద ఎదురెదురుగా వస్తున్న వాహనాలు తరచూ ప్రమాదాలకు గురై పలువురు వ్యక్తులు క్షతగాత్రులై ఆస్పత్రుల పాలవుతున్నారు. ఎప్పటికపుడు జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టక పోవడంతో మలుపుల వద్ద జరుగుతున్న రోడ్డు ప్రమాదాల వల్ల కొంతమంది యువకులు ప్రాణాపాయస్థితిలో పడుతున్నారు.మండలంలో ముఖ్యంగా సోంపురం ఆనందపురం రోడ్డులోను, జాకేరు దబ్బిరాజు పేట,వేపాడ వావిలపాడు, బానాది బల్లంకి రోడ్లలోనూ ఎక్కువుగా జంగిల్ దర్శనం ఇస్తుంది. ఆయా రోడ్లలో బస్సులు లారీలు, వ్యానులు,ఆటోలు, క్వారీ లారీలు, ద్విచక్ర వాహనాలు స్కూలు బస్సులు ఎక్కువుగా తిరుగుతుండడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.ఇప్పటికైనా అధకారులు స్పందించి అన్ని రోడ్లలో పెరిగి ఉండడం పోయిన జంగిల్ ను త్వరితగతిన తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పండుగ వాతావరణంలో జోనల్ గేమ్స్ ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

### జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పాయం






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 22 (అఖండ భూమి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో జరుగుతున్న జోనల్ గేమ్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జోనల్ గేమ్ కన్వీనర్ రవిలాదేవి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం స్టేజ్ పై విద్యార్థులు సాంప్రదాయ నృత్యం చేసి వందనం చేశారు.అనంతరం అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పాల్వంచ,ములకల పల్లి, బూర్గంపహాడ్ మండల విద్యార్థులు గౌరవ వందనం పాయం స్వీకరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పాయం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు హెచ్ఎం,జోనల్ కన్వీనర్ రవిలా దేవి,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా,పీటీ,పీఈడిలు శాలువాలు కప్పి మెమెంటో ఇచ్చి సన్మానం చేశారు.ఆటలను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలా రెడ్డి, ఎంఈఓ సమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు, జోనల్ కన్వీనర్ రవిలాదేవి, ఎస్జిఎఫ్ జిల్లా సెక్రటరీ నరేష్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా,సీనియర్ లెక్చరర్ సిహెచ్ నాగేశ్వరావు,అదేవిధంగా పలువురు అధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పలువురు మండల నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## బి.యన్ పేట స్కూలును సందర్శించిన ఎంఈఓ జగదీశ్వర రావు



**వేపాడ సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని బక్కు నాయుడుపేట ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి జి జగదీశ్వర్ రావు సోమవారం సందర్శించారు. ముందుగా ఆయన పాఠశాల పరిసరాలు, ఆవరణలో శిధిలావస్థలో ఉన్న భవనాన్ని పరిశీలించి పిల్లలు ఆ భవనం వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే విద్యార్థులు సామర్థ్యాలు పరిశీలనలో 4వ తరగతి విద్యార్థులకు పరివర్తన అనే పాఠంపై పలు ప్రశ్నలు వేసి వారి సమాదానాలు విని సంతృప్తి చెందారు. అలాగే వివిధ పదాలను బోర్డుపై విద్యార్థులచే వ్రాయించి చదివించారు. అలాగే పాఠశాల చెక్ లిస్టు తయారు చేసుకుని ఉంచాలన్నారు. పీఎం పోషణను పరిశీలించి విద్యార్థులకు భోజనం పెట్టించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి పొందడం అభినందనియం

### రాజుస్ హెయిర్ సెలూన్ను ప్రారంభించిన ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి




**సూర్యాపేట, సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమని ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఎదురుగా గడ్డం నాగరాజు ఏర్పాటు చేసి రాజుస్ హెయిర్ సెలూన్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారుల మన్ననలు పొందితే వ్యాపారం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మహానగరాలకు ధీటుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజల అభిరుచి మెరకు సెలూన్ షాప్స్ ఏర్పాటు కావడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎల్మినేటి అభినయ్, చకిలం రాజేశ్వర్రావు, గడ్డం శ్రీనివాస్ శైలజ, గడ్డం యల్లయ్య, గడ్డం వెంకన్న ప్రేమలత, గడ్డం పుల్లయ్య, రాసమళ్ళ నాగయ్య, నెమ్మికంటి శంకర్, సంధ్య తదితరులు ఉన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులపై, ఇంత నిర్లక్ష్యమా

### జిల్లా ఆస్పత్రిలో సిటి స్కానింగ్ లేక రోగుల అవస్థలు

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ,గిరిజన సమాఖ్య నాయకులు



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 23:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు అనారోగ్యానికి గురై జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని విద్యార్థుల అనారోగ్య బారిన పడితే స్కూల్ యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థులకు ఆస్పత్రిలో జాయిన్ చేసి, విద్యార్థుల తల్లిదండ్రులకు అప్పజెప్పి చేతులు దులుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారని పెదబయల జడ్పిటిసి కూడా బొంజు బాబు గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ వైసిపి మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరరావు అన్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయాలపై గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ అధికారులకు కూడా వాటిపై పర్యవేక్షణ పూర్తి లోపం అని వారన్నారు. పెదబయలు మండలం కిముదు పల్లి, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న కిలో రోహిత్ పదోవ తరగతి విద్యార్థి అనారోగ్య సమస్యతో పాడేరు జిల్లా ఆస్పత్రిలో 18వ తేదీన పిఈటి జాయిన్ చేశారనివారం రోజుల తర్వాత హెచ్ఎం వచ్చి కనిపించి వెళ్లారని వారన్నారు. ఆశ్రమ విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా జిల్లా ఆసుపత్రిలో వారం రోజులుగా సిటీ స్కానింగ్ లేకపోవడంతో ప్రైవేటుగా డబ్బులు పెట్టి సిటీ స్కానింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు డబ్బులు లేని అమాయకులు దిక్క తోచక, ప్రైవేటు స్కానింగ్ చేయించుకోకపోవడంతో రోగులకు వైద్య సేవలు చేయడం జాప్యం జరుగుతుందని, సిటీ స్కానింగ్ ఉపయోగములో లేని కారణంగా కొంతమంది పేషెంట్లకు వైజాగ్ లో రిఫరల్ చేయవలసిన పరిస్థితి వస్తుందని అని అన్నారు సిటీ స్కానింగ్ మరమ్మత్తులు చేసి ఉపయోగం లో తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో , వైసీపీ సీనియర్ నాయకులు ఎస్ కొండబాబు, విశ్వనాథం యువరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ పరిశ్రమ ఆవరణలో కార్మిక లేబర్ కోడ్ ప్రతులు దగ్ధం




**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 22 అఖండ భూమి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు కార్మిక లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం ఐటిసి లిమిటెడ్ పి.ఎస్.పి.డి భద్రాచలం యూనిట్ సారపాక పరిశ్రమగేటు ముందు నాలుగు నల్ల చట్టాల ప్రతులును తగలబెట్టి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఏజే రమేష్ మాట్లాడుతూ... దుర్మార్గమైన కార్మిక లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం కార్మికులపై బలవంతంగా రుద్దాలని చూస్తున్నదని, ఇప్పటికే బీజేపీ పాలిత ప్రాంత రాష్ట్రాలలో ఈ చట్టాలను అమలులోకి తీసుకువస్తున్నాయి.మన రాష్ట్రంలో కూడా ఈ చట్టాలను అమలుపరిచేందుకు తగిన గైడ్ లైన్స్ ను రూపొందించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకు వస్తున్నది.ఈ నేపథ్యంలో యావత్ కార్మిక వర్గం సంఘటితమై కార్మిక లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు పోరాటం చేయవలసిన అవసరం ఉన్నదని అన్నారు.స్థానిక కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ...కాంట్రాక్టు కార్మికుల స్కిల్ మ్యాట్రిక్స్, వీ.ఆర్.యస్ స్కీం వెంటనే అమలుచేయాలని, నూతన కార్మికులకు అమలు చేస్తున్న సి4-ఎల్,బి1-ఎల్ ను వెంటనే ఉపసంహరించాలని 13వ వేతన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్. టీ.యు అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి,ఐటీసీ భద్రాచలం సిఐటియు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఐడిల్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ సాబీర్,సి.ఐ.టి.యు కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు పాషా, వెంకటరెడ్డి,గోపాల్ రావు,బూర్గంపాడు మండల సి. పీ.యం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, కార్మిక నాయకులు కొండారెడ్డి,పోటు నరసింహారావు,సోమ శ్రీనివాసరెడ్డి,యూసుఫ్, బిట్రా సాయిబాబా,రఫీ, దయాకర్,బాలి రెడ్డి, వెంకటరామారావు, మరియు వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనడం జరిగింది.

## కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ పి రంజిత్ భాషా గారికి వినతి పత్రాలు అందిస్తూన్న సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి

### ఉమ్మడి కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రోడ్లకు ఇరుపక్కల చెట్లు లేని ప్రాంతాల్లో చెట్లు నాటించే ఏర్పాటు చేయాలి

### నీటి వృధా అయ్యే ప్రతి చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి. జల సంక్షోభాన్ని అరికట్టాలి

### కల్తీ మహమ్మారిని నిర్మూలించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

### లిసామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి



**ఉమ్మడి కర్నూల్సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** భూమి బ్రతకాలంటే లక్షన్నర కోట్ల మొక్కలు నాటి మహా వృక్షాలుగా చేయాలని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో మన దేశంలోను, రాష్ట్రంలోను, జిల్లాల్లోను,మండలాల్లోను, గ్రామాల్లోను చెట్లు లేకపోతే భూమి పై కాలుష్యం పెను ప్రమాదంగా మారుతుందని,మనిషికి ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ విడుదల చేస్తూ ఆరోగ్యాన్ని అందించడంలో చెట్లు కీలకమైనవి. కాబట్టి చెట్లు లేకపోతే మనిషి భూమిపై జీవించలేడు. చెట్లు అవస్యకత గురించి ప్రజల్లో విశృత అవగాహన కల్పించి మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అలాగే ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి భూగర్భ జలాలు పెంపొందించడానికి నీటి వృధా అయ్యే ప్రతి చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయించి నీటిని వృధా చేయకుండ జల సంక్షోభాన్ని అరికట్టాలని ,అలాగే డయేరియా విజృంభిస్తున్న నేపథ్యంలో డయేరియా మరియు ఇతర అనారోగ్య సమస్యలు రాకుండా రోడ్డు ఇరుపక్కల అమ్ముతున్నటువంటి టిఫిన్స్, బజ్జి, వడలు ఆహార పదార్థాలపై దుమ్ము ధూళి పడకుండా వ్యాపారస్తులకు అవగాహణ కలిగించాలని అలాగే గోబీ నూడిల్స్ లో హానికరమైన రసాయనాలు వాడకుండా వ్యాపారస్తులకు అవగాహన కల్పించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సెప్టెంబర్ 23 వ తేదీ సోమవారం కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా గారికి సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూల్ జిల్లా లో మెయిన్ రోడ్లు నందు అవకాశం ఉన్నచోట్ల రోడ్డు ఇరుపక్కల చెట్లను నాటే ఏర్పాటు చెయ్యాలని జిల్లాలోని అన్ని వీధులలో ఇంటి దగ్గర చెట్లు వేసుకునే అవకాశం ఉన్న ప్రతి ఒక్కరికి ఒక మొక్క ఇచ్చి చెట్లను పెంచే విధంగా అవగాహన కల్పించి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు అలాగే వర్షం నీరు వృదా కాకుండా భూగర్భంలోకి మళ్లించేందుకు ఇంకుడు గుంతలను కట్టించాలి. వర్షాలకు సమృద్ధిగా ప్రవహించే వరదనీరు డ్రైనేజీలు, కాలువల్లో కలిసిపోతూ నిరుపయోగంగా మారుతోంది. ఈ నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లించి భూగర్భ జలమట్టాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోకుండా మంచి ప్రణాళికలు ఏర్పాటు చెయ్యాలి. ఇప్పటికే పెద్ద పెద్ద నగరాలలో బోర్వెల్స్ ఎండిపోయాయని జలమండలి శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున సమాజంలోని అన్ని చేతి (బోరంగి) బోర్ల దగ్గర, వాటర్ ప్లాంట్ల దగ్గర నీరు వృధా చాలా అవుతున్నాయి. అక్కడ ప్రభుత్వం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి నీటి వృధా కాకుండా చేయాలని ప్రభుత్వాన్ని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు. అలాగే డయేరియా విజృంభిస్తున్న నేపథ్యంలో రోడ్ల మీద అమ్ముతున్న తినుబండారాలపై దుమ్ము ధూళి పడకుండా తగిన ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించి అలాగే కల్తీ ఆహార పదార్థాలు, కల్తీ ఆహార వస్తువులు అమ్మకుండా అవగాహణ కల్పించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఇచ్చిన వినతి పత్రంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం

### కాంట్రాక్టు కార్మికులు



**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, (అఖండ భూమి) సెప్టెంబర్ 23:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని బెల్లంపల్లి ఏరియా గోలేటి కాంట్రాక్టు కార్మికులు అన్నారు. సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికులను గుర్తించి ఐదు వేల రూపాయలు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో సోమవారం కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఐ,ఎన్,టి,యు,సి. కేంద్ర కమిటీ సభ్యులు ప్రకాష్ రావు మాట్లాడుతూ.. సింగరేణి అధికారులకు, కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం లాభాల వాటా ప్రకటించిందని అన్నారు. కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కృషితో సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లించడంతో పాటు, కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో ఐదు వేల రూపాయల వాటాను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్టు కార్మికులకు చెల్లించడానికి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.గతంలో బి,ఆర్,ఎస్. ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. గత (బి ఆర్ ఎస్) ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చిన అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక హామీలను అమలు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, పది లక్షల ఆరోగ్య శ్రీ, రైతుల రుణమాఫీ, 500 వందలకే గ్యాస్ సిలిండర్ లాంటి హామీలను అమలు చేసిందని అన్నారు. ప్రజా, యువజన, కార్మిక, అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఐ ఎన్ టి యు సి. కార్మిక సంఘం కార్మికుల సంక్షేమానికి, అభివృద్ధికి, సంస్థ అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దుర్గం రవీందర్, పుదరి సాయి, కాంట్రాక్టు కార్మికులు, కొరల్ల రాజేష్, ఇప్ప భీమేష్, జాడి సంతోష్, కుమార్, రవి మరియు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నా మోడీ..

### నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్



**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,( అఖండ భూమి) సెప్టెంబర్ 23:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈరోజు కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బ్లాక్ డే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టీ దివాకర్ మాట్లాడుతూ.. గత దశాబ్ది కాలం నుంచి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను సవరణల పేరుతో కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కూర్లను తయారు చేశారని అన్నారు కార్మిక వ్యతిరేక అయిన ఈ నాలుగు లేబర్ కోళ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,బొగ్గు బ్లాక్ లను వేలం వేయడాన్ని ఆపివేసి, సింగరేణికి కేటాయించాలని,అంగనివాడి, ఆశ,మద్యాహ్నం భోజనం, ఐకెపి, వివోఏ లు, ఎన్ హెచ్ ఎం లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,కార్మిక చట్టాలను అమలు చేయాలని అన్నారు ,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటీకరణ వెంటనే ఆపివేయాలని అన్నారు. కార్పొరేట్లకు నరేంద్ర మోడీ ఊడిగం చేస్తున్నారని, దేశంలో 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని బిజెపి చూస్తుందని, అసంఘటిత పనిచేస్తున్న కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులందరికీ హయ్యర్ పెన్షన్ సౌకర్యం కనిపించాలని,ఓపిఎస్ ను అమలు చేయాలని అన్నారు. హమాలీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును అమలు చేయాలని డిమాండ్ చేశారు, రైల్వేలకు ఇస్తున్నట్టు ఆర్టీసీ కి కూడా డీజిల్ ని 4% కేంద్ర ప్రభుత్వం సప్లై చేయాలని, కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలను చిన్నచూపు చూడొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ. జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, చిరంజీవి,నాయకులు శ్రీనివాస్, మధుసూదన్, బాలు,షెఫీ తోపాటు తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

మంగళవారం 24 09 2024

## రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకర్థం ఉచిత కంటి వైద్య శిబిరం

### ప్రారంభించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

### కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పిలుపునిచ్చారు.



**సూర్యాపేట, సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** సోమవారం రాంరెడ్డి వరూధినీ దేవి గారి జ్ఞాపకార్థం లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేట వారి సహకారంతో సూర్యాపేట పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ శిబిరం ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలు వేల రూపాయలు డబ్బులు వెచ్చించి వైద్యం చేసుకోకుండా లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత సేవలు చేయడం అభినందనీయమన్నారు. ఇట్టి కంటి పరీక్షలు నిర్వహించగా 61 మందికి ఆపరేషన్ లు చేయవలసిందిగా మరియు 100 మందికి ఉచిత కళ్ళజోళ్ళు ఇవ్వడమైనది.మరియు 300 మందికి పైగా పరీక్షలు చేయించుకున్నారని డాక్టర్ పవన్ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గండూరి రమేష్,, పొలగాని బాలు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఫసి,అంతటి పాపయ్య,గడ్డం వెంకన్న, గాజుల రాంబాయమ్మ, వల్దాస్ లక్ష్మి,లయన్స్ క్లబ్ కోశాధికారి చిలుముల శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇండ్లు కేటాయించకుంటే ఆత్మహత్యలకైనా మేము సిద్ధం

### జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున లబ్దిదారుల నిరసన ధర్నా అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు



**సూర్యాపేట, సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లకు అర్హులైన లబ్దిదారులను గుర్తించి పట్టాలిస్తే వారికి అధికారులు ప్లాట్లు అలాట్మెంట్ చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని తమకు వెంటనే అలాట్మెంట్లు చేయాలని డిమాండ్ చేస్తూ డబుల్ బెడ్రూం లబ్దిదారుల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి కొత్తబస్టాండ్ వద్ద బైటాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్రూం లబ్దిదారుల కమిటీ అధ్యక్షులు షేక్ నయిమ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన 804మందికి డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయిస్తూ పట్టాలిచ్చి పది నెలలు గడుస్తున్నా అధికారులు నేటికి మాకు అలాట్మెంట్లు చేయడం లేదన్నారు. ఈ విషయమై మూడు నెలల కిందట జిల్లా కలెక్టర్ను కలసి విన్నవిస్తే కొన్ని నిర్మాణ పనులు మిగిలి ఉన్నాయని అవి పూర్తి చేసి ఇస్తామని చెప్పి ఆరు నెలలు అవుతున్నా నేటికి ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. లబ్దిదారులంతా నిరుపేదలని సొంత ఇండ్లు లేక అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొందరు పాత ఇండ్లలో ఉంటూ అవి కూలి పోవడంతో నిరాశ్రయులుగా మారారని అన్నారు. అర్హులైన నిరుపేదలకు పట్టాలు ఇచ్చి అలాట్మెంట్లు ఎందుకు చేయడం లేదని ముఖ్యమంత్రి, మంత్రులను ప్రశ్నించారు. లబ్దిదారులంతా పార్టీలకతీతంగా ఉన్నారని వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు అలాట్మెంట్ చేసి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆత్మహత్యలు చేసుకునేందుకు కూడా మేము వెనుకాడబోమన్నారు. రెండు రోజుల్లో మా ఇండ్లు మాకు అలాట్మెంట్ ఇవ్వని పక్షంలో మూడోరోజు మేమే తాళాలు పగలగొట్టి గృహప్రవేశాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పోలీసులు కలుగచేసుకొని ధర్నా నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్రూం లబ్దిదారుల కమిటీ సభ్యులు ఎం.డి.రఫీ, రాచకొండ ఉపేందర్, దుబ్బ సైదులు, మెగావత్ రవినాయక్, ఎస్.కె. నసీర్ బాబా, గుండా వెంకన్న, ఎస్.కె.ఆశా, ఎస్.కె. హుస్సేన్బీ, కమ్మలపల్లి నీలమ్మ, కాటూరి భిక్షమ్మ, ఎస్.కె. హాసినా, అండెం శారద, రామిని, బానోతు నాగమణి, మోరం నగేష్, నూకల నాగ రాజులతో పాటు దివ్యాంగ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం సర్పంచ్ సలహాదారుడు వెంకటపతి



**తుగ్గలి సెప్టెంబర్ 23 అఖండ భూమి న్యూస్:** రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని సర్పంచ్ సలహాదా రుడు వెంకటపతి పేర్కొన్నారు. తుగ్గలి మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామపంచాయతీ నందు ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇరువురు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మేరకు ఎన్నికల్లో గెలుపొందిన వెంటనే 3000 పెన్షన్ లను నాలుగువేల రూపాయలకు పెంచడం జరిగిందని వికలాంగులకు ఇచ్చే 4000 పెన్షన్ 6000కు పెంచి మొదటి తారీకునే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ పోస్టులకు మెగా డీఎస్సీ ప్రకటించడం జరిగిందని ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆకలితో ఉన్న పేదవారికి అన్నం పెట్టాలని ఉద్దేశంతో అన్న క్యాంటీన్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. ఇలా ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. కకా వికలమైన విజయవాడ ముంపు ప్రాంతాల కుటుంబాలను ఇప్పుడు ఎవరు ఆదుకోలేనంత విధంగా ఆదుకొని వారికి ఆర్థిక సహాయం ప్రకటించారని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యకర్తలు అందరూ కోటమి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేష్, వైస్ సర్పంచ్ హుసేన్, బత్తిన దేవేంద్ర, టిడిపి యువ నాయకులు రాజేంద్ర గౌడ్, కోటేష్ గౌడ్, ఉరుకుంద, అక్బర్, నారాయణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పాలనకు వంద రోజులు టిడిపి మండల కన్వీనర్ తిరుపతి నాయుడు



**తుగ్గలి సెప్టెంబర్ 23 అఖండ భూమి న్యూస్:** వంద రోజుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు అన్నారు. రాంపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వంద రోజుల్లో పత్తికొండ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో నడుపుతున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హమీల్లో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని, ప్రతీ వార్డ్‌ను అభివద్ధి చేసుకునేందుకు వంద రోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే మే నెలలో పెంచిన పెన్షన్ మొత్తాన్ని బకాయిలతో కలిపి మొదటి నెల ప్రతి ఇంటికి వెళ్లి రూ.7వేలు అందజేశామన్నారు. అలాగే మెగా డీఎస్సీ ద్వారా 16,437 పోస్టుల భర్తీకి ప్రణాళిక సిద్ధం చేశామని ఆమె చెప్పారు. ఉచిత డీఎస్సీ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా 1300 మంది యువత శిక్షణ తీసుకుంటున్నారని, వారికి మధ్యాహ్నం భోజనంతో పాటు, ఉచిత మెటీరియల్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలను నిర్వీర్యం చేయగా, కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. పేద ప్రజల కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని వివరించారు. ఉద్యోగస్తులకు నెల మొదటి రోజునే జీతాలు అందుతున్నాయని ఆమె పేర్కొన్నారు. అలాగే ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పథకాన్ని దీపావళి నుండి ప్రారంభిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ మనోహర్, అసిస్టెంట్ ఇంజనీర్ సుమన్, వెటర్నరీ అసిస్టెంట్ రవితేజ, డిజిటల్ అసిస్టెంటు, భారతిప్రతిమ వెల్ఫేర్ అసిస్టెంట్, సర్వే రు రాజేశ్వరి, ఏఎన్ఎం రోజా ఫీల్డ్ అసిస్టెంట్ ఆర్. హే మాద్రి నాయుడు, ఎర్రబాట్ల లక్ష్మన్న గౌని రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓఎన్జిసి నిధులతో గ్రామానికి ట్రాక్టర్ ట్యాంకు ద్వారా మంచి నీళ్లు

### సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి




**అల్లవరం సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** బోడసకుర్రు గ్రామపంచాయతీ గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం ఓఎన్జీసీ సీఎస్సార్ నిధులతో సమకూర్చిన ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ ను ఉదయం 10 గంటలకు సర్పంచ్ రొక్కాలవిజయలక్ష్మి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దేవి సెంటర్ వద్ద శ్రీ విజయ కనకదుర్గ దేవి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభోత్సవం చేసిన రాజమండ్రి ఓఎన్జిసి ఈడి ఎసెట్ మేనేజర్ శాంతన్ దాస్, ఎసెట్ సపోర్టింగ్ మేనేజర్ జి .శ్రీనివాస్,హెడ్ హెచ్ ఆర్ ఆర్.ఎస్.రామారావు సీజీమ్ ( హెచ్ఆర్ )చేతుల మీదుగా ప్రారంభించి గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి కి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పొట్టు పోతి పోచమ్మ, చింతం శ్రీను, బస్వాని అమరావతి,ఐల నాగేశ్వరరావు,జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రోళ్ల శ్రీను,నాయకులు ఎలకతూరి గోపాలరావు,దొమ్మేటి బావన్న, రోళ్ళ అంజిబాబు,ఫీల్డ్ అసిస్టెం ట్ బొంతు శ్యాంప్రసాద్,పంచా యతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను,జల్లి వెంకటేశ్వర రావు,మోసుగంటి దుర్గారావు, విప్పర్తి రామకృష్ణ,పల్లి సత్య నారాయణ,అంగనవాడి టీచర్లు,హెల్త్ డిపార్ట్మెంట్, డ్వాక్రాయానిమేటర్లు,వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులు, వివిధ డిపార్ట్మెంట్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి

### లేనియెడల ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

### సిపిఎం శాఖ మహాసభలలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**సూర్యాపేట సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే చిత్తశుద్ధితో అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం 9వ వార్డులో జరిగిన సిపిఎం శాఖ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న నేటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వకపోవడం వేదాలు వ్యవసాయ కార్మికులను మోసం చేయడమేనని ఆరోపించారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు.ఇందిరమ్మ పథకం కిందఇల్లు నిర్మిస్తామని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామని మాయమాటలు చెప్పారు తప్ప ఏ ఒక్క కుటుంబానికి ఇల్లు కట్టించలేదన్నారు.ప్రభుత్వ భూములలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు వెంటనే పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు. వృద్ధులు,వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదు అని అన్నారు. 2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికివిరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదు అని చెప్తు వస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉంది అన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు. ఈ మహాసభకు పిట్టల రాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ నాయకురాలు శశిరేఖ, భాగ్యమ్మ,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా స్వచ్ఛ సేవా కార్యక్రమాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23(అఖండ భూమి):** ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా,సేవా మహా యజ్ఞం కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని రుక్మిణి కుంట లోని మైసమ్మ ఆలయంలో సోమవారం స్వచ్ఛ సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, సేవా మహా యజ్ఞం కార్యక్రమ జిల్లా కన్వీనర్ విపుల్ జైన్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా గత సెప్టెంబర్ 17 నుండి వచ్చే నెల అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు సేవా పక్షం పేరిట దేశ వ్యాప్తంగా వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా రక్త దాన శిబిరాలు,, ఆరోగ్య శిబిరాలు,మేధావుల సమ్మేళనం, స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని మైసమ్మ ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించామని అంతే కాకుండా ఆరోగ్య శిబిరం తో పాటు ఈ నెల 25 వ తేదిన మెగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. కామారెడ్డి నియోజక వర్గ పరిధిలో బీజేపీ సిద్ధాంతాలను, నరేంద్ర మోది పథకాలను గడప గడపకి ప్రచారం చేసే భాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, కౌన్సిలర్ నరేందర్,నాయకులు వేణు, శ్రీనివాస్, వెంకట్, రనీల్, శ్రీకాంత్, రవి, నవీన్, రఘు, నిరంజన్, రంజిత్, గోవర్ధన్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్ పత్రాలు దగ్ధం..

### ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకుడు బండారి తిరుపతి.



**జిల్లా ప్రతినిధి,( అఖండ భూమి) సెప్టెంబర్ 23:** రెబ్బెన.కేంద్ర ప్రభుత్వం నిరంకుశమైన నాలుగు లేబర్ కోడ్ లుతెచ్చి నాలుగు సంవత్సరాలు అయినసందర్భంగా, దేశవ్యాప్త నిరసన కార్యక్రమం(బ్లాక్ డే)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం, బెల్లంపల్లి ఏరియా గోలేటి సివిక్ కార్యాలయ ఆవరణలో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో “లేబర్ కోడ్” పత్రాల దగ్ధం చేశారు.కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మిక వర్గానికి వ్యతిరేకంగా, 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ ,లుగా కుదించి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా, గోలేటి సింగరేణి సివిక్ కార్యాలయ ఆవరణలో లేబర్ కోడ్ పత్రాలను ఐఎఫ్టియు జిల్లా నాయకుడు బండారి తిరుపతి,ఆధ్వర్యంలో, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాకు లను, బేషరతుగా సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ, లేబర్ కోడ్ పత్రాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా నాయకులు . తిరుపతి మాట్లాడుతూ.దేశంలోని జాతీయ పరిశ్రమలు నవరత్న ,మినీ రత్న, పేరుగాంచిన ప్రజల ప్రయోజనం జాతి ప్రయోజనాల కోసం ఏర్పాటుచేసిన పరిశ్రమలను ప్రైవేటీకరించడానికి కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న చట్టాలను అడ్డు తొలగించుకోవడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, నాలుగు చట్టాలను వెనక్కి తీసుకోవాలని లేనియెడల ఈ కార్యక్రమం మరింత ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.. కార్మికులు అరికిళ్ల పోశం, గోలేటి శ్రీను, నక్క చందు లింగయ్య నాగలక్ష్మి తారా పీ లక్ష్మి మహిళల కార్మికులు పాల్గొన్నారు.

## మార్కెట్లో పని చేసే ప్రతి కార్మికునికి అండగా ఉంటానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.



**తిరుమలగిరి సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** సోమవారం తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో హమాలి, దడ్వాయి మరియు స్వీపర్లకు దుస్తుల పంపిణీ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక కర్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్లో కార్మికులు చెమట చుక్కలు తీస్తేనే మార్కెట్ పరిశుభ్రంగా ఉంటుందని మరియు మార్కెట్లో పనిచేసే ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులు ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు ఇవ్వడానికి నేను కృషి చేస్తానని తెలిపారు.తిరుమలగిరి మున్సిపాలిటీ సుందర నగరంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు, మండల పార్టీ అధ్యక్షులు నరేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలత రాములు గౌడ్, పాలకుర్తి రాజయ్య, బత్తుల శ్రీను, పేరాల వీరేష్, జుమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య మరియు మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దారిలేని కాలనీకి రోడ్డు సౌకర్యం మౌలిక వసతులు కల్పించాలి...




కలెక్టరేట్ వద్ద గ్రామస్తుల ధర్నా మద్దతుగా నిలిచిన బి ఎస్ పి..

**అమలాపురం సెప్టెంబర్ 23(అఖండ భూమి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని, జనపల్లి న్యూ కాలనీలోని దారిలేని కాలనీ రోడ్డు లేని కాలనీ కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరములో ఉన్న ఈ దారిలేని కాలనీ వాసులు గత 18 సంవ త్సరాలుగా రోడ్డు, త్రాగునీరు మౌలిక వసతులు కోసం ఏళ్ల తరబడి ప్రభుత్వ అధికారుల చుట్టూ ఆఫీసులు చుట్టూ గెలిచిన ప్రతి ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతూఉన్నారు.దారిలేని మా గ్రామానికి దారి వేస్తారేమో అని ఆత్రుతతో మౌలిక సదుపాయాల కోసం ఎదురుచూస్తూ.సోమవారం గ్రామస్తులందరూ కలెక్టర్ ఆఫీస్ ముందు వారి యొక్క నిరసన ప్రదర్శన నిర్వహించారు వారు పడుతున్న కష్టాలు ఆవేదనతో వెలిబుచ్చారు వారికి బహుజన్ సమాజ్ పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు, పూర్తి మద్దతు తెలియజేస్తూ వారి సమస్యలపై ప్రభుత్వ అధికారులపై, ప్రజల ప్రతినిధు ల అభివృద్ధి అంటే అమలాపు రం అభివృద్ధి అంటే ఆనంద రావు అన్నటువంటి మన ఎమ్మెల్యే ఈ సమస్యని తక్షణం పరిగణలోకి తీసుకుని రోడ్డు లేని జనపల్లి న్యూ కాలనీవాసు లకు రోడ్డు నిర్మించాలని త్రాగు నీరు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో కలెక్టర్ ఆఫీస్ ముందే త్వరలో వన్ టవర్ కార్యక్రమం చేపడతా మని డిమాండ్ చేసారు.

## తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు



**తిరుమలగిరి సెప్టెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మందుల సామెల్,08 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఆసరాగా ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి చెందుతుందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనతి కాలంలోనే లక్షలాది మందికి రాష్ట్ర వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు, ఆడపిల్లలు కన్న తల్లిదండ్రులకు ఆర్థిక కష్టాలు తీర్చడానికి ఈ పథకం కొంతమేర ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చారి తాసిల్దార్ షేక్ జాన్ మహమ్మద్, మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమ్మిలాల్, పేరాల వీరేష్ , కందుకూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి
మంగళవారం 24 09 2024

## సమగ్ర శిక్ష ద్వారా నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో యానాం రీజియన్ లో సత్తా చాటిన యానం డ్రీమ్స్ విద్యార్థులు




**యానం(అఖండ భూమి):** సమగ్ర శిక్ష ద్వారా నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో యానాం రీజియన్ లో సత్తా చాటిన డ్రీమ్స్ విద్యార్థులు. స్థానిక సమగ్ర శిక్ష డిపార్ట్మెంట్ నిర్వహించిన భేటీ బచావో భేటీ పడావో అనే అంశంపై 2023-2024 సంవత్సరానికి నిర్వహించిన పోటీలలో యానాం డ్రీమ్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబపరిచారు. హై స్కూల్ స్థాయిలో ఓ.సతీష్ యానాం రీజియన్ పరిధిలో ద్వితీయ స్థానం లోను, కన్సోలేషన్ లో యస్. వైష్ణవి,మల్లాడి ప్రశాంత్ లకు పరిపాలనా అధికారి మునిస్వామి గారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ-కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎ.డి.పి.సి ప్రభాకర రావు, పి.ఇ.టి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దే టిడిపి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం





**క్రిష్ణగిరి సెప్టెంబర్ 23 (అఖండ భూమి) :** అభివృద్ధిలో వెనకబడ్డ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే టిడిపి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు అన్నారు. మండలంలోని కంబాలపాడు గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ మారెమ్మ అధ్యక్షతన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్రాన్ని పరిపాలించే విధానం చేతకాక పోవడం తో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే వృద్ధులకు వితంతులకు వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచిందని, రైతుల కోసం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసిందని నిరుద్యోగ యువతి యువకుల కోసం మెగాడీఎస్సీ , పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం అన్న క్యాంటీన్లు తదితర ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తామన్నారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు, బాలింతల కు పౌష్టికాహారాన్ని అందించారు. అదేవిధంగా గ్రామంలోని వర్మి కంపోస్టు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్ , కర్నూలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్య నిర్వాహ కార్యదర్శి ఆలంకొండ నబి సాహెబ్, లీగల్ సెల్ కార్యదర్శి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు రఫీ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గురుస్వామి, మండల టిడిపి ఉపాధ్యక్షులు దామోదర్ నాయుడు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూరు శాతం ఇది మంచి ప్రభుత్వం వంద రోజులు పాలన పూర్తి



డాక్టర్ గ్లోరీ యానెట్ సౌపాటి

**పిట్టల వాని పాలెం సెప్టెంబర్ 23 (అఖండ భూమి) :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తిచేసుకుని ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుని అదే నినాదంతో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా గౌరవ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం తో పిట్టలవాని పాలెం మండలం సంగుపాలెం గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి ప్రభుత్వ పనితీరు గురించి వివరించి కరపత్రాలు పంచి ప్రజల సమస్యలు తెలుసుకొనుట జరిగింది. డాక్టర్ గ్లోరి తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా బాగా పనిచేస్తే 100 రోజుల్లో పరవాలేదు అనిపించుకుంటుంది. కానీ కూటమి ప్రభుత్వాన్ని ఇది మంచి ప్రభుత్వం అంటున్నారు ప్రజలు. అంటే వారు ఈ ప్రభుత్వ పనితీరు పట్ల 100 శాతం సంతృప్తితో ఉన్నారన్న మాట. ముఖ్యంగా విజయవాడ వరదల్లో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గౌరవ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ బాధితులకు అండగా నిలిచిన తీరు అద్భుతం అన్నారు బాపట్ల ఎమ్మెల్యేవేగేశన నరేంద్ర వర్మ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నేటి వరకు ప్రజలలో ఉంటూ గ్రామ సమస్యలు తెలుసుకుంటూ శాశ్వత పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు మా మంచి నాయకుడు మా మంచి ప్రభుత్వం అని చెప్పుటలో ఎలాంటి సందేహం లేదు అని కొనియాడారు కార్యక్రమంలో సెక్రెటరీ సుజాత సచివాలయ సిబ్బంది నాయకులు కార్యకర్తలు, అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వినయ్ రెడ్డి జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (అఖండ భూమి):** కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ నాయకుడు ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీసీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో టీచర్స్ కాలనీలోని మూగ. చవిటి పాఠశాలలో విద్యార్థులకు సోమవారం పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినయ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ధోండి రమణ. గంగామణి మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని. ఎన్నో ఉన్నత పదవులు చేపట్టి. పేద ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ పండ్ల పంపిణీ లో పసుపుల నరేష్. పింజ అభినవ్. నిశ్చయిదీప్. రవితేజ. నాని. రఘు వంశీ. పాఠశాల ఉపాధ్యాయులు. సిబ్బంది ఉన్నారు.

## కరెంట్ సమస్య తొలగించిన కౌన్సిలర్





**బెల్లంపల్లి సెప్టెంబర్23(అఖండ భూమి):** బెల్లంపల్లి మహమ్మద్ ఖాసీం బస్తిలోని పవర్ కు సంబందించిన ట్రాన్స్ ఫార్మర్ గత మే నేలనుండి ఓవర్ లోడ్ కారణంగా బస్తివాసులకు కరెంటే ఇబ్బందిగా ఉండేది. ఇట్టి విషయమై బస్తి కౌన్సిలర్ గెల్లి రాజలింగు కు చెప్పగా ఎన్నో మార్లు సంబంధిత అధికారులకు చెప్పి బాగుచేపించారు. ఐన కూడా ఓవర్ లోడ్ కారణంగా తరచూ కరెంట్ సమస్య మాత్రం బస్తివాసులు లకు తలనొప్పిగా మారింది. సుమారుగా బస్తివాసులు ఆరు మసాలానుండి పడుతున్న బాధలను కౌన్సిలర్ గెల్లి రాజలింగు ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే ఆదేశాను సరంగా సోమవారం జెంకో అధికారులతో మాట్లాడి సుమారుగా 4,లక్షల విలువ చేసే ట్రాన్సఫర్మర్ ను అమర్చడం జరిగింది. కరెంట్ సమస్యను దూరం చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు,కౌన్సిలర్ గెల్లి రాజలింగుకు, జెంకో అధికారులకు,బస్తి వాసులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ బి. శ్రీనివాస్,ఎల్ ఐ రవి,ఎల్ ఎం పులవేణి శ్రీనివాస్,వేల్పుల శ్రీనివాస్,బస్తి కౌన్సిలర్ గెల్లి రాజలింగు,బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో లో నార్కోటిక్ డాగ్ చే తనిఖీలు







**బెల్లంపల్లి సెప్టెంబర్ 23(అఖండ భూమి):** రామగుండం కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి సబ్ డివిజన్, కాసిపేట మండలంలోని సోమగూడెం,చొప్పరపల్లి, కాసిపేట,కోమటిచేను విలేజ్లల్లో ఎస్సై ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో నార్కోటిక్ డాగ్ చే తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ ఐజి (ఐపిఎస్)ఆదేశాలతో డీసీపీ భాస్కర్ ఐపిఎస్,ఎసిపి రవి కుమార్,సిఐ శశిధర్ రెడ్డి గార్ల సూచనలతో గంజాయి కేసులలో ఉన్న పాత నేరస్తులను,గంజాయి సేవించే వారిని లక్ష్యంగా చేసుకొని నార్కోటిక్ డాగ్ తో వారి ఇండ్లలో,పరిసర ప్రాంతాలలో అదేవిధంగా గంజాయి సేవించడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అటువంటి ప్రదేశాలలో క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. గంజాయి కేసులలో ఉన్న పాత నేరస్టులతో మాట్లాడుతూ,వారి ప్రస్తుత జీవన విధానం గురించి తెలుసుకోవడం జరిగింది. వారిపై నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా...గంజాయి, నిషేధిత మత్తుపదార్థాల గురించి ప్రజలకు ఏమైనా సమాచారం తెలిసిన ఎడల స్థానిక పోలీసులకు గాని, డయల్ 100,సమాచారం అందించాల్సిందిగా కోరారు. సమాచారం అందించిన వ్యక్తి యొక్క వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ప్రజలకు తెలియజేశారు.

## 100 రోజులలో అభివృద్ధి సంక్షేమం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు



**వెల్దుర్తి సెప్టెంబర్ 23 (అఖండ భూమి):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే వందరోజులలో అభివృద్ధి సంక్షేమం సాధ్యపడిందని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బోగోలు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం బోగోలు సర్పంచ్ అమర్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేసిందని తెలిపారు. విజయవాడలో జగన్ అనుచరులు బోట్ల ద్వారా ఇసుకను వేసి నీరు ఎక్కువగా వచ్చేందుకు ప్రయత్నం చేశారని తెలిపారు. వేల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు. అప్పుల మూబీలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని సరైన గాడిలో పెట్టేందుకే ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకున్నారని అన్నారు. పెన్షన్ పెంపు విధానం చంద్రబాబు నాయుడు ఒకేసారి పెంచి ప్రజల గుండెలలో నిలిచిపోయాడని తెలిపారు. వికలాంగులకు రూ. 6వేలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా సంతకం చేసిన తర్వాత మెగా డీఎస్సీ పై తొలి సంతకం, రైతులకు సంబంధించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారని అన్నారు. ఆకలితో ఉన్న నిరుపేదలకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం అర్హించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం గర్భవతులకు శాలువాలు కప్పి మాతృమూర్తులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఫణి రాజ్ , నాగేశ్వరరావు యాదవ్, పుల్లగుమ్మి నాగేశ్వర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, రామకృష్ణ ఆచారి, తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, ఎంఈఓ ఇందిరా, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.







## నిధులు రాక కుంటూ పడుతున్న ప్రగతి..?

### మౌలిక సదుపాయాలు లేని కాలనీలు ఎన్నో..?
### డివైడర్ కట్టారు.. సెంట్రల్ లైటింగ్ మరిచారు..?
### ట్రాఫిక్ సిగ్నల్స్ పెట్టారు.. సీసీ కెమెరాలు పెట్టాలని తెలియదా..?








**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 23 (అఖండ భూమి):** ఆర్మూర్ గ్రామపంచాయతీ గా ఉండి 2006 మే లో ఆర్మూర్ మున్సిపాలిటీగా అవతరించి.బి గ్రేడ్ మున్సిపాలిటీగా ఏర్పాటయింది. అప్పటినుండి ఎన్నో ప్రభుత్వాలు.. ప్రజా ప్రతినిధులు మారిన ఆర్మూర్ పట్టణం ప్రగతి సాధించలేక పోయింది. పట్టణాన్ని సుందరి కరంగా చేస్తాం. అందంగా తీర్చి దిద్దుతాం. ఆర్మూర్ ను రాష్ట్రస్థాయిలో గుర్తింపుతేస్తామని గొప్పలు చెప్పిన ప్రజా ప్రతిని ధులు.. అధికారులు మామిడిపల్లి బైపాస్.. పెర్కిట్ బైపాస్ ల వద్ద ఇంతవరకు ఆర్మూర్ పురపాలక సంఘం స్వాగత కమాన్ లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజా ప్రతినిధుల అసమర్థత.. అధికారుల అలసత్వం ఏంటో ఇట్టే అర్థం అవుతుంది. మున్సిపాలిటీలో విలీనమై

**5 సంవత్సరాలు..**

పెర్కిట్. కోటార్మూర్. ఇస్లాంపుర. తిరుమల కాలనీ. సరస్వతి నగర్. మామిడిపల్లి. శ్రీరాంనగర్. ఆర్టీసీ కాలనీ. వెంకటేశ్వర కాలనీ. యోగేశ్వర కాలనీలు ఆర్మూర్ మున్సిపాలిటీలో 2019 మార్చిలో విలీనమయ్యాయి. 4. 5. 6. 7. 8. 9. 20. 21. 22. 23. 24. 25 వార్డులుగా ఏర్పాటు కావడంతో 36 వార్డులుగా ఆర్మూర్ మున్సిపాలిటీ గా అవతరించింది. వార్డుల్లో చాలా చోట్ల సీసీ డ్రైన్లు. విద్యుత్ దీపాల ఏర్పాటే లేదు. విలీన గ్రామాల ప్రజలకు కొత్త ఆస్తి పన్నులు పెరిగిన ఆ స్థాయి మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో భాగమైన గ్రామాల్లో ఇంకా మట్టి రోడ్లు. కచ్చా కాలువలే దర్శనమిస్తున్నాయి. అంబేద్కర్ చౌరస్తా.. కొత్త బస్టాండ్.. మా లక్ష్మి కాలనీ ఎక్స్ రోడ్.. మామిడిపల్లి చౌరస్తాలో మున్సిపల్ నిధులు లక్షలు ఖర్చుచేసి నాలుగు చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు అమర్చడం మర్చిపోయారు. దీంతో ఏర్పాటు చేసిన సిగ్నల్స్ నిరుపయోగంగా మారి ప్రజాధనం వృధా అయ్యింది.

**సెంట్రల్ లైటింగ్ లేక అంతా అంధాకారమే..**

మామిడిపల్లి పాత గ్రామపంచాయతీ నుండి పెర్కిట్ చౌరస్తా వరకు లక్షలు ఖర్చుచేసి రోడ్డు మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేసి. మధ్యలో చెట్ల మొక్కలు నాటి ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులు సెంట్రల్ లైటింగ్ చెయ్యకపోవడంతో రాత్రుల్లో అంధాకారం తో పాటు తరచు రోడ్డు ప్రమాదాలు. చైన్ స్నాచింగ్ లు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సంఘం నిధులు 23 లక్షలు ప్రతినెల వస్తుంటే కాస్తో కూస్తో పట్టణ ప్రగతి జరిగింది. గత కొద్ది కాలంగా కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రాకపోవడంతో పట్టణ ప్రగతి కుంటుపడింది. కేంద్ర ప్రభుత్వం నుండి గతంలో లాగా ప్రతి నెల ఆర్థిక సంఘం నిధులు వస్తే తప్ప పట్టణ ప్రగతి జరిగేలా లేదు.

## బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో "లేబర్ కోడ్" పత్రాల దగ్ధం







**బెల్లంపల్లి సెప్టెంబర్ 23(అఖండ భూమి):** కేంద్ర ప్రభుత్వం,కార్పొరేట్లకు అనుకూలంగా,కార్మిక వర్గానికి వ్యతిరేకంగా,29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్,లు గా కుదించి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా,దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం రోజున బెల్లంపల్లిలోని కాంటాక్ట్ చౌరస్తా (అంబేద్కర్ చౌక్) వద్ద లేబర్ కోడ్ పత్రాలను సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాకు లను, బేషరతుగ సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ లేబర్ కోడ్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ. దేశంలోని జాతీయ పరిశ్రమలు నవరత్న,మినీ రత్న, పేరుగాంచిన ప్రజల ప్రయోజనం జాతి ప్రయోజనాల కోసం ఏర్పాటుచేసిన పరిశ్రమలను ప్రైవేటీకరించడానికి కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న చట్టాల అడ్డు తొలగించుకోవడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా కుదించి కార్పోరేట్ కంపెనీలకు అనుకూలంగా,కార్మిక వర్గాన్ని ఆదానీ అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థల కాళ్ళ కింద బానిసలుగా చేయడానికి నాలుగు కోడ్ లు గా కుదించింది. ఉద్యోగ భద్రత,సమ్మె హక్కు,లాంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా హరించి వేయడం ద్వారా తన ప్రైవేటీకరణ విధానాలు అమలు జరుప పూనుకున్నది కార్మిక వర్గాన్ని తమ ఇష్టం ఉన్నన్ని రోజులు పని చేయించుకొని తమకు అవసరం లేదని గెంటివేసే అటువంటి నల్ల చట్టాలను పొందుపరిచింది. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అచ్చేదిన్ సబ్కా సాత్,సబ్క వికాస్,లాంటి దేశభక్తి మాటలు వల్లివేస్తూ ఆచరణలో మాత్రం కార్పొరేట్లకు సేవ చేస్తున్నది. దేశవ్యాప్తంగా అనేకసార్లు సమ్మెలు జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం వెనక్కు తగ్గినట్టు నటిస్తూ లేబర్ కోడ్ ల అమలును ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు జరుపుటకు పూనుకున్నది,సమైక్య విధానానికి తూట్లు పొడుస్తూ రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చేస్తూ తన నిరంకుశ చట్టాలు లేబర్ కోడ్,లు ప్రైవేటీకరణ విధానాలను అమలు జరిపేలా ఒత్తిడి చేస్తూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాల విచ్చిన్నానికి పాల్పడుతున్నది. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా అనేక ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నవి. అయినప్పటికీ నిసిగ్గుగా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాల అమలుకు పూనుకోవడం దుర్మార్గమైనటువంటి చర్య ఈ కార్మిక వ్యతిరేక విధానాలను భారత కార్మిక వర్గం వ్యతిరేకిస్తూ ఈరోజు నాలుగు లేబర్ కోడ్ లు,బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకరణ,లకు వ్యతిరేకంగ సోమవారం దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలకు(బ్లాక్)డే గా కార్మిక సంఘాలు పిలుపునివ్వడం జరిగింది. దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం రోజు బెల్లంపల్లి కాంటా చౌరస్తా (అంబేద్కర్ చౌరస్తా) వద్ద సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాలుగు లేబర్ కోడ్ పత్రాలను దగ్ధం చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యూ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి. చాంద్ పాషా, హెచ్ ఎం ఎస్ నాయకులు ఎండి. గౌస్,టి ఎస్ యూ ఎస్ , రాష్ట్ర నాయకులు నీరటి రాజన్న, ఎస్ జీ కే ఎస్, కన్వీనర్,ఏ. మహేందర్, ఏరియా నాయకులు ఏ. శంకర్,టి ఎన్ టి యూ సి, రాష్ట్ర నాయకులు టీ. మని రామ్ సింగ్,ఏ ఐ ఎఫ్ టి యూ, రీజియన్ నాయకులు, పోచ మల్లు,టి యూ సి ఐ,నాయకులు,గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మా కమిటీ రద్దు చేసే అధికారం మీకు లేదు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 23(అఖండ భూమి):** సోమవారం రోజు బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ గురించి నాయకు దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ...ఎస్సీ కమ్యూనిటీ హాల్ గత 30 సంవత్సరాల నుండి అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరుగుతుంది దానిలో భాగంగా ఎవరు అభివృద్ధి చేయకపోగా ఎస్సి కమ్యూనిటీ హాల్ ను మున్సిపాల్ కమిషన్ కు అప్పజెప్పడం జరిగిందన్నారు. అప్పజెప్పిన అనంతరము దళిత సంఘాల ఐక్యవేదికగా ఏర్పడి కమిషనర్ దగ్గరికి వెళ్లి మాట్లాడినా కూడా ఆయన వినకపోగా,రాజకీయ నాయకులకు కూడా చెప్పడం జరిగిందన్నారు. దాని తర్వాత కమిషనర్ దగ్గరకి వెళ్లి అడిగిన కూడా కమ్యూనిటీ హాల్ తాళం చెవిలు ఇయ్యాక పోతే అక్కడే మేము ధర్నాకు దిగి మాకు ఎస్సి కమ్యూనిటీ హాల్ తలలు ఇవ్వాలని కమిషనర్ చెప్పి,వారు వీటిష్ట యోగకు ఎస్సి కమ్యూనిటీ హల్ తాలలు వారికీ ఇచమన్నారు. ఆ తర్వాత మేము మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేసి తలాలు తీసుకువచమన్నారు. తర్వాత దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ వేసుకోవడం జరిగిందన్నారు. ఎస్సీ కమిటీ హాల్ అభివృద్ధి నిమిత్తమై కమిటీ మాట్లాడుకుని ఒక నిర్ణయం తీసుకున్నమన్నారు. దానిలో భాగంగా బాత్రూములు, ల్యాట్రిన్లు,వాటర్ ట్యాంక్, పైప్ లైన్,కరెంట్ వైరింగ్,అన్నీ కూడా రిపేర్ చేయించామన్నారు. వీటన్నిటిగాను సుమారుగా 2,30,000రూపాయలు ఖర్చు అయిందని అన్నారు. ఇప్పుడు కొంతమందివచ్చి వచ్చిన వాళ్లు దురుద్దేశంతో వచ్చి హడాక్ కమిటీ వేసుకొని ఇప్పుడున్న దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ రద్దు చేస్తున్నాం అని అనడం సరికాదన్నారు. ఇక్కడ ఉన్నవా ల్లె కాకుండా వేరే మండలాల వారిని తీసుకొచ్చి మా కమిటీని రద్దు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఎస్సీ కమ్యూనిటీ హాల్ ని మేము అభివృద్ధి చేసే ధోరణిలోనే మేము ఉన్నామని అలాంటి మాటలు హడాక్ కమిటీ పేరుతో మీరు అనడం మానుకోవాలని అన్నారు. ఈ కమిటీని రద్దు చేసే అధికారం మీకు లేదని గోమాస రాజ%శీ% మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోమాస రాజ%శీ%,బత్తుల రాజలింగు,కోశాధికారి దాసరి బాలయ్య, సెక్రటరీ సబ్బని రాజనర్సు,స్వామి,గోమాత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## “ రాష్ట్ర స్థాయి ఉత్తమ పాఠశాలల జాబితాలో లిల్లీపుట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 23 (అఖండ భూమి):** ఆర్మూర్ పట్టణం మున్సిపల్ పరిధి 25వ. వార్డులోని యోగేశ్వర్ కాలనీ లోని లిల్లీపుట్ పాఠశాల తెలంగాణ రాష్ట్ర ఉత్తమ పాఠశాలల జాబితాలో చోటు దక్కింది. నూతన బోధన మెలుకువలు. కాలానుగుణంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా అవలంబిస్తున్న ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐ సి టి) ఉపకరణాలను ఉపయోగిస్తూ. జాతీయస్థాయిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నూతన జాతీయ విద్యా విధానం(ఎన్ ఈ పి-2020) పాఠ్య ప్రణాళికను అమలు పరుస్తున్న లిల్లీపుట్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్- ఆర్మూర్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలల జాబితాలో చోటు దక్కిన సందర్భంగా లిల్లీ స్కూల్ కరస్పాండెంట్ రాజుల దేవి రామకృష్ణలకు హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో జరిగిన అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన నిజాం వారసులు 9వ. నిజాం నవాబ్ రునాథ్ ఎన్ ఖాన్. భారతదేశ పారిశ్రామిక దిగ్గజం మునిష్ జిందాల్ ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ జోత్స్న చేతుల మీదుగా మెమెంటో. సర్టిఫికెట్ ను ప్రధానం చేసి సన్మానించి. పాఠశాల పోషకులు. ఉపాధ్యాయులు. విద్యావేత్తలు రాజుల దేవి రామకృష్ణను అభినందించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు చోటు దక్కడంతో మరింత బాధ్యతను పెంచిందన్నారు. ప్రొఫెసర్ అమృత రావు ఎడ్యుకేషనల్ సొసైటీ రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసినందుకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఎయిడెడ్ పాఠశాలను ప్రభుత్వ పాఠశాలగా మార్పిడి చేయండి.. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబుకు వినతి..



**వెల్దుర్తి సెప్టెంబర్ 23 (అఖండ భూమి) :** వెల్దుర్తి ఏబీఎన్ చర్చ్ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి ఎయిడెడ్ పాఠశాలను ప్రభుత్వ పాఠశాల గా మార్పిడి చేయాలని గ్రామానికి చెందిన తిమోతి, సుంకన్న, దేవరాజు, పెద్దన్నలు సోమవారం మండల పరిధిలోని బోగోలు గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా ఎయిడెడ్ స్కూల్ గా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎయిడెడ్ పాఠశాలను ప్రభుత్వ పాఠశాలగా మార్పిడి చేయాలని ఎమ్మెల్యే కేఈ శామ్ బాబును కోరారు. ఇందులో భాగంగా వెల్దుర్తి గ్రామ పెద్దలు బొమ్మన దశరథ రామ్ రెడ్డి ఎయిడెడ్ స్కూల్ మార్పిడి కొరకు 30 సెంట్ల స్థలాన్ని ఇచ్చి, రెండు షెడ్లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వానికి విలీనం చేసేందుకు సిద్ధంగా ఉన్నాడని ఎమ్మెల్యేకు వివరించడం జరిగింది. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలగా గుర్తింపు వచ్చే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారులతో మాట్లాడి చెబుతామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎస్సీ కాలనీకి చెందిన యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేక విలవిల..

### - పట్టించుకోని అధికారులు..

### - ఇబ్బందుల్లో పారిశుద్ధ కార్మికులు






**వెల్దుర్తి సెప్టెంబర్ 23 (అఖండ భూమి) :** రెక్కాడితే గాని డొక్కాడని పేద పారిశుద్ధ్య కార్మికులపై పంచాయతీ అధికారులు, గ్రామ సర్పంచ్ విలయతాండం చేస్తున్నారు. మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో పారిశుద్ధి కార్మికులకు జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సోమవారం విలేకరులకు తెలిపారు. గత ఎనిమిది నెలల నుండి మాకు సీతభత్యములు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విలేకరుల ముందా వాపోయారు. పంచాయతీ కార్యదర్శి కి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. మాకు 8 నెలల జీతాలు చెల్లించి మమ్ములను ఆదుకోవాలని విన్నవించారు. లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని కూలీలు హెచ్చరించారు.

## సర్వ సమాజ్ తో ప్రాణ హాని ఉంది..

### -మాజీ మహిళా సర్పంచ్ పై దాడి..

### -పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 23 (అఖండ భూమి)** గతంలో ప్రభుత్వం ఇచ్చిన 100 గజాల భూమిలో దళిత బంధు డబ్బులతో నిర్మించుకున్న మడిగేలను సుర్బిర్యాల్ సర్వజన సంఘం సభ్యులు జెసిబి తో కూల్చడానికి వచ్చి దళిత మహిళ. మాజీ సర్పంచ్ అని చూడకుండా కులం పేరుతో దూషిస్తూ. తోసి వేసి. మడిగలకు తాళాలు వేశారని ఆర్మూర్ మండలంలోని సూర్బిర్యాల్ గ్రామ మాజీ సర్పంచ్ సట్లపల్లి గంగా నర్సుబాయి సోమవారం ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సర్వజన సంఘ సభ్యులతో తనకు ప్రాణహాని ఉందని. దాడి చేసిన వారిపై ఎస్సీ. ఎస్టీ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిసింది.

# మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్ మధ్య తేడా తెలుసా



కొలెస్ట్రాల్ విషయానికి వస్తే, మంచి, చెడుగా పరిగణించబడే వాటి గురించి తరచుగా గందరగోళం ఉంటుంది. కొలెస్ట్రాల్ అనేది మీ రక్తంలో, మీ శరీర కణాలలో కనిపించే ఓ మైనపు లాంటి పదార్థం.హార్మోన్లు, విటమిన్ డి, ఆహారాన్ని జీర్ణం చేసుకోవడానికి సహాయపడే పదార్థాల ఉత్పత్తికి ఇది చాలా అవసరం. అయితే, అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బులు వంటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అయితే సరైన గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్ మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం చాలా అవసరం. ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం, క్రమం తప్పకుండా శారీరక శ్రమ చేయడం వంటి జీవనశైలిలో మార్పులు చేయడం ద్వారా మీరు మీ కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచవచ్చు. దాంతో గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

### మంచి కొలెస్ట్రాల్ అంటే ఏమిటి..?

హై-డెన్సిటీ లిపోప్రొటీన్ (హెచ్డిఎల్) కొలెస్ట్రాల్ అని కూడా పిలువబడే మంచి కొలెస్ట్రాల్ మీ ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది. హెచ్డిఎల్ కొలెస్ట్రాల్ మీ రక్త నాళాల నుండి అదనపు కొలెస్ట్రాల్ ను తొలగించి, విసర్జన కోసం మీ కాలేయానికి రవాణా చేయడానికి సహాయపడుతుంది. ఈ ప్రక్రియ మీ ధమనులలో ఫలకం ఏర్పడకుండా నిరోధించడానికి సహాయపడుతుంది. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అధిక స్థాయిలో హెచ్డిఎల్ కొలెస్ట్రాల్ కలిగి ఉండటం మీ ఆరోగ్యానికి ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. క్రమం తప్పకుండా శారీరక శ్రమ చేయడం, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం, ధూమపానాన్ని నివారించడం ద్వారా మీరు మీ హెచ్డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుకోవచ్చు. కొవ్వు చేపలు, కాయలు, అవోకాడోలు, ఆలివ్ నూనె వంటి ఆహారాలు కూడా మీ హెచ్డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడానికి సహాయపడతాయి.

### చెడు కొలెస్ట్రాల్ అంటే ఏమిటి..?

తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ (ఎల్డీఎల్) కొలెస్ట్రాల్ ను చెడు కొలెస్ట్రాల్ అని కూడా పిలుస్తారు. ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ మీ ధమనుల గోడలలో ఏర్పడి రక్త ప్రవాహాన్ని ఇరుకైన, నిరోధించే ఫలకాన్ని ఏర్పరుస్తుంది. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక స్థాయిలో ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ కలిగి ఉండటం గుండె జబ్బులకు ప్రమాద కారకంగా పరిగణించబడుతుంది. సంతృప్త కొవ్వులు, ట్రాన్స్ కొవ్వులు తక్కువగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం ద్వారా మీరు మీ ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించవచ్చు. ఎర్ర మాంసం, పూర్తి కొవ్వు పాల ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు వంటి ఆహారాలు మీ ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి.

# రోజూ ఒక అరటి పండు తింటున్నారా 30 రోజుల్లో మీ శరీరంలో జరిగే మార్పులు తెలిస్తే





అరటి పండులో గ్లూకోజ్ స్థాయి చాలా ఎక్కువగా ఉంటుంది. దీని నుండి మన శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటిపండు జీర్ణక్రియను బలోపేతం చేయడానికి ఉత్తమమైన పండుగా చెబుతున్నారు నిపుణులు.కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారికి అరటిపండు చాలా మేలు చేస్తుంది. అరటిపండులో ఫైబర్, ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కడుపు ఆరోగ్యాన్ని నియంత్రిస్తాయి. అటువంటి పరిస్థితిలో మీరు రోజుకు ఒక అరటిపండు తింటే మీ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.మీకు తరచుగా గ్యాస్, అజీర్ణం సమస్యలు ఉంటే అరటిపండ్లను తినడం అలవాటు చేసుకోండి. అరటిపండు కడుపులో ఉత్పత్తి అయ్యే ఆమ్లాన్ని తటస్థీకరిస్తుంది. ఎసిడిటీ కారణంగా ఛాతీలో మంటను తగ్గిస్తుంది. మీకు అధిక రక్తపోటు ఉన్నట్లయితే, ప్రతిరోజూ అరటిపండు తినడం అలవాటు చేసుకోండి. ఎందుకంటే అరటిపండ్లలో పొటాషియం ఎక్కువగానూ, సోడియం తక్కువగానూ ఉంటాయి. ఈ కారణంగా ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. అధిక రక్తపోటును సాధారణ స్థితిలో ఉంచడానికి సహాయపడుతుంది.అవసరమైన పోషకాలు లేకపోవడం వల్ల శరీరం అలసిపోతుంది. కాబట్టి, మీరు పూర్తిగా తక్కువ శక్తిని అనుభవిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిరోజూ అరటిపండు తినడం అలవాటు చేసుకోవాలి. ఎందుకంటే అరటిపండులో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి మీ శరీరానికి శక్తిని అందించడానికి పని చేస్తాయి. ఇందులో విటమిన్ ః%దీః% కూడా ఉంటుంది. ఇది శరీరంలో కార్బోహైడ్రేట్ల శోషణలో సహాయపడుతుంది. అరటిపండ్లు తినడం వల్ల గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.ఎందుకంటే, అరటి పండులో పొటాషియం ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి అవసరమైన ఖనిజంగా పరిగణించబడుతుంది. ఒక నెల రోజుల పాటు ప్రతిరోజూ అరటిపండు తింటే, మీ గుండె మంచి ఆరోగ్యాన్ని మీరు గమనించవచ్చు. అరటిపండు మీ మనస్సుతో పాటు మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అరటి పండులో ఉండే విటమిన్ ః%జః% మెదడు ఆరోగ్యానికి తోడ్పడే సెరోటోనిన్ని విడుదల చేస్తుంది.అరటిపండులో మాంగనీస్ ఉంటుంది. ఇది చర్మ కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. ఇందులోని విటమిన్ సి చర్మాన్ని కాంతివంతంగా, ఆరోగ్యవంతంగా మారుస్తుంది. అరటిపండులో విటమిన్ బి6 ఉంటుంది. మీరు ప్రతిరోజూ ఒక మీడియం సైజ్ అరటిపండు తింటే, అది మీ శరీరానికి కావలసిన విటమిన్ బి6ని అందిస్తుంది. విటమిన్ 6 ఎక్కువ ఎర్ర రక్త కణాలను తయారు చేస్తుంది. అదనంగా, ఇది కార్బోహైడ్రేట్లు, కొవ్వులను జీవక్రియ చేస్తుంది. వాటిని శక్తిగా మారుస్తుంది.ఇంకా, ఇది కాలేయం, మూత్రపిండాల నుండి అనవసరమైన రసాయనాలను తొలగిస్తుంది. నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అరటిపండును సాధారణంగా అల్పాహారంతో తీసుకోవడం మంచిది. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. రాత్రిపూట దీన్ని తినడం వీలైనంత వరకు మానుకోవాలి.

# తెలుగు భాషకు అమరకోశం



పోయిన ఆదివారం రాత్రి 11.24 నిమిషాలకు అమరేశం రాజేశ్వర శర్మ కన్నుమూశారన్న వార్త నా హృదయాన్ని కలచివేసింది. రాజేశ్వర శర్మ గారి శిష్యకోటిలో నేనొకన్ని. ఆయన తన దారిని తానే నిర్మించుకొని, నలుగురికి సాహిత్యంలో దారిచూపిన దారిదీపం. ఆ మహానుభావుడు సంస్కృత, తెలుగు సాహిత్య వ్యాకరణాల వెలుగులను సాహితీ నేల మీద ప్రసరించిన దినపతి.గురువుగారు తరగతి గదిలో బాల వ్యాకరణం పుస్తకం చేతిలో లేకుండా గంగా ప్రవాహంలా పాఠం చెప్తుంటే ఒక్క సూత్రం నేను ఆయన బోధ నా నదిలో మైమరిచి తడిచి ముద్దయ్యేవాన్ని. ఆయన వామనుడే గానీ వ్యాకరణం, పరిశోధనం, విమర్శనం, పాండిత్యంలో విశ్వరూపం చూపేవారు. ఆయన నాకొక గ్లామర్ హీరో. నేను ఆయనకు ఆవగింజంత సహాయ పడినవాన్ని కాదు.సేవలు చేసినవాన్ని కాదు కానీ ఆయన పాడెను నా దుఃఖమే మోసింది. ఒక్కమారైనా పూలో, పండ్లో అర్పించలేక పోయాను కానీ నాలుగు గులాబీ పూలు అందరితో పాటు ఆయన పాదాల చెంత వేసిన దేహం నాది. నేను, రెంటాల, ఎస్వీ, మాలతి మరికొందరం ప్రియశిష్యులం. ఎంఏలో క్లాస్మేట్స్ అందరం సబ్జెక్ట్ టూర్లు వెళ్లినప్పుడు గోపాల కృష్ణారావు, ఇరివెంటి కృష్ణమూర్తి, అమరేశం రాజేశ్వర్మ శర్మ మా వెంట వచ్చేవారు. నేను పెద్ద గుడి గోపురం మీదికి పాకుతూ ఎక్కి సార్ను గట్టిగా పిలిస్తే అక్కడి నుంచి కింద పడిపోతానన్న ఆందోళనతో పిలిచిన మాటలు, చూపులు నాకెందుకో ఇప్పు డు జ్ఞాపకానికి వచ్చి కన్నీళ్లు తిరుగుతున్నాయి. గిరిజ సార్ కూతురు. నా క్లాస్మేట్. ఇప్పటికీ సార్కిచ్చిన గౌరవమే గిరిజకు ఇస్తూ వస్తున్నాను.కామారెడ్డిలో సరస్వతి రాజలింగ సభాపతి గార్లకు 5.9.1930లో రాజేశ్వర శర్మ జన్మించారు. ఆయన భార్య పేరు నరసమాంబ. ఆయనకు సంతానం గిరిజ, ఉమాపతి రావు, వెంకటేశ్వరరావు, ప్రభాకరరావు, భారతి. రాజేశ్వర శర్మ గారి సహాధ్యాయి పోలా కృష్ణమూర్తి, ఆయన వల్లే నాకు ఏకాగ్రత అబ్బిందని చెప్పుకున్నారు. శర్మ గారి చదువు కామారెడ్డిలోని చిన్న మల్లారెడ్డి పాఠశాల నుంచి ప్రారంభమై ఉస్మానియా విశ్వవిద్యాలయం దాకా సాగింది. జటావల్లభ పురుషోత్తం, ఖండవల్లి లక్ష్మీరంజనం, దివాకర్ల వేంకటావధాని దాకా ఎందరెందరికో శిష్యరికం చేసి సంస్కృ త, తెలుగు భాషలు నేర్చుకున్నారు.కామారెడ్డి ప్రభుత్వోన్నత పాఠశాలలో ఆం ధ్ర భాషోపాధ్యాయులుగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభమై ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల దాకా ఆచార్యులుగా, డీన్గా, తెలుగు శాఖ అధ్యక్షులుగా వివిధ వృత్తిపరమైన పదవులు నిర్వహించారు. పదవీ విరమణ తర్వాత కూడా తొంభై నాలుగు సంవత్సరాలు వచ్చినా కూడా ఆంధ్ర దేశం నలుమూలల సంస్కృత, తెలుగు వ్యాకరణాలు బోధిస్తూనే పరలోకం వెళ్లిపోయారు.రాజేశ్వర శర్మ గారి రచనలు ప్రధానంగా నన్నెచోడుని కవిత్వం, వేదం వెంకటరాయశాస్త్రి రూపక సమాలోచన, అహోబిల పండితీయాం ధ్ర వివరణము, వైకృత చంద్రికాంధ్ర వివరణ ము, ఆంధ్ర వ్యాకరణ వికాసము, వేదం వెంకటరాయ శాస్త్రి వ్యాఖ్యానాలు, చరిత్ర పుటలు, శ్రీసాయి సచ్చరిత్ర ముక్తావళి గేయ ప్రబంధ ము, గజ్జెల విస్తరి, ఆత్మ నివేదనం ఆదిపర్వం, ఆత్మ నివేదనం ఉద్యోగ పర్వంతో పాటు అనేక అముద్రిత గ్రంథాలు ఐదు దాకా ఉన్నాయి. వివిధ పత్రికలలో మరె న్నో వ్యాసాలు వచ్చాయి. పోతన భాగవత పంచశతికీ, స్మారక సంచికకు సంపాదకులు. కామారెడ్డిలోని ప్రాచ్య విద్యా పరిషత్తు స్థాపకుడు.చరిత్ర పుటలు గొప్ప పరిశోధనా గ్రంథం. మా నిజామాబాద్ జిల్లా గురించి ఆయన ఎంతో చెప్పేవారు. బోధన్, ఇందూరు ఎప్పటినుంచీ ఉన్న వో రాజేశ్వర శర్మ గ్రంథం ద్వారానే తెలుసుకున్నాను. క్రీ.పూ. ఒకటి రెండు దశాబ్దాల మధ్యకాలంలో జైనముని రాసిన 'దనభత్తి' అనే ప్రాకృత గ్రంథం లో 'పొదనం'లో పోదనం-బోదనం-బోదన్గా మారిన తీరునూ ఋషభదేవుని రాజధాని బోధన్ అని రాజేశ్వర శర్మ గారు వ్యక్తీకరించినదే, పరిశోధించినదే ప్రథమ ప్రామాణికం. అలాగే ఇంద్రవర్మ నిర్మించిన నగరం ఇంద్రపు రి. ఆ ఇంద్రపురే నేటి ఇందూరు అని మొట్టమొదట చెప్పినవాడు అమరేశం రాజేశ్వరశర్మ గారు.రాజేశ్వరశర్మ తొలినాళ్ళ నుంచే గొప్ప పండితుడు, విమర్శకుడు. ఆయన రాసిన కుమారసంభవ కావ్యవిమర్శ ఓ విధంగా సిద్ధాంత గ్రంథంగానే చెప్పాలి. నన్నెచోడుని జాను తెనుగునూ ఆనాటి భాషా స్థితిగతులు షష్ఠ్యంతాల వంటివి ఎన్నో విషయాలను పరిశోధించి చూపారు. కుమార సంభవము ప్రథమ ప్రబం ధం అన్నది కూడా శర్మ గారే. ఆరుద్ర గారు సమగ్ర ఆంధ్ర సాహిత్యంలో అక్కడక్కడా తన కు ప్రామాణికం అనిపించినవి చెప్పాల్సి వస్తే రాజేశ్వర శర్మ గారినే ఉటంకించారు. ఆయన భాషా పాండిత్యానికీ, సాహిత్య విమర్శకు అహోబిల పండితీయాంధ్ర వివరణం గానీ గజ్జెల విస్తరిలోని పదౌచిత్యాలు నేడు భాషనభ్యసించే వారికి మణిపూసలే.రాజేశ్వర శర్మ గారి 'ఆంధ్ర వ్యాకరణ వికా సం' రెండు సంపుటాలుగా ప్రచురితమైన ఉస్మానియా నుంచి వచ్చిన వ్యాకరణ సిద్ధాం త గ్రంథాలలో ఇదే ప్రామాణికం నేటికి. ఆయన ఇంటిపేరు వ్యాకరణం అనిపించేటం తటి గొప్ప గ్రంథం ఇది. విరామనెరుగని వినూత్న కృషి ఇందులో ఉంది. ఆత్మ నివేదనం ఆయన ఆత్మకథ. దాన్ని రెండు భాగాలుగా ప్రచురించారు. ఆత్మ నివేదన ఆదిపర్వం. ఆత్మ నివేదన ఉద్యోగపర్వం రాసి వెళ్లిపోయారు. విశ్రాంతి పర్వం రాయవలసి ఉండె. ఆయన అధ్యయన, ఉద్యోగాల ప్రస్థానాలు నేటి తరానికి గొప్ప స్ఫూర్తినిస్తాయి. సాహిత్య సేద్యం చేసేవారికి ఆయన రచనలు వెన్నెముకగా నిలుస్తాయి.

# శబ్దార్థ హృదయ సంవేదన

యదార్థభావం వ్యథార్థ రూపంలో బయటపడితే అది ఫణి మాధవి కవిత్వం. రామాయణ మహా కావ్య సృజన కూడా శోకం నుంచే శ్లోకమై, కథనమై, కవిత్వమై, ఇతిహాసమై, చారిత్రక ప్రమాణమై, భారతీయ జీవన వేదమై భాసించింది. కాంతి పుంజానికి వెనకాల చీకటి ఉన్నట్లు సంతోషం వెనక దుఃఖం ఉంటుంది. సామభేదలో కవిత్వం అర్థవంతమై, వేదనారోదనలలో భేదం భావ యుక్తంగా రక్తి కట్టినది.బాధతో నిండిన హృదయంలో మొలకెత్తిన భావ జ్వాలలకు ఆలోచనాజ్యం పోసి అక్షరాలలో ప్రజ్వలింపజేశారు ఫణి మాధవి. వామపక్ష వాద కవుల ప్రభావం ఆమెపై ఒకింత ఎక్కువగానే ఉంది. అందుకే ఆ భావన ఆమె కవితల్లో తొంగిచూస్తూనే ఉంటుంది. సచేతనమైన శరీరం నిర్జీవమైతే, బాహ్య ప్రపంచ బంధాల నుంచి విడుదలైనప్పుడు అది మరణమవుతుంది. ఆ మరణానికి కూడా కబురంపట మంటే!..'మొన్న ఆఖరిసారిగా మరణించినప్పుడుశోకగానం ఆలపించలేదేం!?' అంటూ మరణం గురించి సరికొత్తగా చెప్పారు.

### 'దెబ్బ కాయటం తెలుసులే కానీ రాయికెందుకో ఉబలాటం పదేపదే గాయపరచడమే లక్ష్యం' అంటూ

రాళ్లలోనూ మనసు ఉంటుందని కొంగొత్తగా చెప్పారు. కనిపించకుండా విసిరిన చేయి అసలు ముద్దాయిగా తెలిశాక, తగిలిన గాయాన్ని సాక్ష్యంగా చూపెడుతుంది. మానవ జీవన జనన మరణ పరిభ్రమణంలో ఇది అనివార్యం. చనిపోయిన ప్రతిసారి కొత్తగా పుట్టక తప్పదు. ఆ పుట్టుక ఎలాంటిదనేదే ప్రశ్నార్థకమవుతుంది. బతకటం కష్టమైనప్పుడు మరణం అనివార్యమే కదా! ఇది చర్విత చరణం. అది కొత్తేమీ కాదు, కొత్తగా తెలుసుకున్నట్టు అనుకుంటాం. అదే మానవ జీవితంలో విచిత్రం. 'కబురు' కవితలో ఈ ధ్వని ఉంటుంది.'జై రామ రాజ్యంలో రావణ రథం ఊరేగుతుంది పాండవ ధర్మ పాలనలో కీచక జయధ్వానాలు మిన్నంటుతున్నాయి' అంటూమతోన్మాదులను, వేర్పాటు వాదనను సమర్థించేవాళ్లను అందలాలు ఎక్కిస్తే దుర్మార్గమే రాజ్యమేలుతుందని చెప్పారు.అఘాయిత్యాలు చేసేవాళ్లు కూడా అభినందనల కరచాలనం చేస్తారని, అవకాశం దొరికితే ఆబగా కబళించాలని చూస్తారని, తన భావాలు అరణ్య రోదనలేనని, కుచించుకుపోయిన ఆడతనం మహిళా దినోత్సవానికి పెద్దగా స్పందించదని.. మనుషులు పరిణతి చెంది మహిళల్లో తల్లిని, చెల్లిని చూడగలిగితే నిర్భయంగా తన భౌతిక దేహంపై మోజు పడని మగరాయుళ్ల ముందు కూడా ధైర్యంగా వెళ్లగలిగితే, అది నిజమైన మహిళా దినోత్సవమనేది కవయిత్రి ఉవాచ.'తన అరుపులు అరణ్య రోదనలేనని ఆమె మౌనంగా తిరుగు పయనమైంది' అంటూ 'ఎప్పటిలాగే ఎప్పటిలాగే' కవితలో తన ఆంతర్యాన్ని చెప్పారు కవయిత్రి. నాన్న లేని కుటుంబ వేదన చెప్పినా, అమ్మే నాన్నయిందని అమ్మని ఆకాశానికెత్తినా,'పూర్ణం మిగలాలంటే పూరించాల్సిందేదో ఉంది అర్థం చేసుకోలేని ఆల్గారిథం బతుకు పుస్తకం నిండా' అని గణితం చెప్పినా, కిం కర్తవ్యంలో లోపలి చీకటిని పదాల్లో ఒంపినా, పెదాలపై పూసిన నవ్వును మనసుకు పట్టించుకోవడం, దేనికోసమంటే.'చేతనకు రాదారి చీకటేనని నిజాన్ని ఎరుక బట్టటం' అని చెప్పినా కవయిత్రికే చెల్లుతుంది.చివరి కవిత 'వెన్నుచూపకు'లో 'మనసు ఉక్కిరిబిక్కిరైనప్పుడు పక్కన కిటికీ తెరుస్తుంది. స్వచ్ఛమైన గాలిని ఆస్వాదిస్తూ, ఊపిరి ఒరిపిడిలోనూ భావం వదల్లేదని చెబుతుంది. గదిలోని చీకటి కాటుకలా నల్లనిదైనా దానిని ఏ వెలుగూ మసక బార్చదు' అంటుంది కవయిత్రి. మధ్య పుటలలో మానవ జీవిత సంగ్రహ సారాన్ని. 'ఉరిమే ఉరుముల మబ్బులలో మెరిసే మెరుపుల తళుకులలో కురిసే వడగళ్ల వర్షపు చినుకులు'గా కవిత్వీకరించారు. సామభేద గురించి చెప్పాలంటే ఇంకా చాలా ఉంది. ప్రతిఒక్కరూ చదవాల్సిన మానవ జీవన సంవేదనలు కలగలిసిన కవిత్వ సంపుటి సామభేద.




Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9441626873, 8333857773